JAYABHERIDAILY.COM

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రభాత

# జయభేరి

ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి

మేడ్చల్ - మల్కాజిగిరి । సోమవారం 19-01-2026

Medchal - Malkajgiri । Monday 19-01-2026

ప్రజల పక్షాన అక్షర యజ్ఞం

Follow: jayabherinews

సంపుటి : 02 । సంచిక : 233

పేజీలు : 8 । వెల : 5

Vol. 02 । Issue 233 । Pages : 8 । ₹: 5

విలేకర్లు కావలెను

మీకు జర్నలిజంలో ఆసక్తి ఉందా?
సమస్యల్ని ప్రశ్నించేందుకు సరైన అస్త్రం కోసం ఎదురు చూస్తున్నారా?
మీకు అవకాశం కల్పించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం..!
ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ..
డిజిటల్ మీడియా రంగంలో సరికొత్త హంగులతో మీ అరచేతిలో...
"జయభేరి" తెలుగు దినపత్రిక.. నీకో చక్కని వేదికగా నిలుస్తుంది...

9391 544 889
call me



jayabheripaper@gmail.com




## తెలంగాణ కుంభమేళకు కొత్త రూపు

- ఆదివాసీ వీరవనితలు కొలువైన మేడారం పుణ్యక్షేత్రం
- మేడారం ఆలయ పునరుద్ధరణ చేపట్టడం నాకు జీవితకాలం గుర్తుండిపోయే సందర్భం
- నిరంతరం భక్తులు, పర్యాటకులు సందర్శించే విధంగా మేడారం ఆలయాన్ని అభివృద్ధి చేస్తా..
- ధీరత్వమే దైవత్వంగా మారిన చారిత్రక సత్యం మేడారం
- సమ్మక్క, - సారలమ్మ గుడిని భక్తులకు అంకితం చేస్తాం

చరిత్ర చెదిరిపోకుండా... సంస్కృతి సాంప్రదాయం వర్ధిల్లేలా... భక్తుల విశ్వాసం ద్విగుణీకృతం అయ్యేలా... ఆచారాలు శాశ్వతంగా నిలిచేలా... సమ్మక్క, - సారలమ్మల వీర చరిత్ర మరో వెయ్యేళ్లైనా నిలిచిపోయేలా మేడారంలో ప్రజాప్రభుత్వం చేపట్టిన శాశ్వత అభివృద్ధి కార్యక్రమాలను సహచర మంత్రులు, అధికారులతో కలిసి పరిశీలించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.

జయభేరి, మేడారం :

ఆదివాసీ వీరవనితలు సమ్మక్క, సారలమ్మలు కొలువైన మేడారం పుణ్యక్షేత్రం.. జంపన్న వాగులో నిరంతరం నీరు ప్రవహించే విధంగా రామప్ప, లక్నవరం నుంచి పైప్‌లైన్ ద్వారా నీటిని తరలిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. అలాగే ఈ పుణ్యక్షేత్రాన్ని తిరుమల తిరుపతి, కుంభమేళాలను తలపించేలా ప్రతినిత్యం భక్తులు సందర్శించే విధంగా మేడారం ఆలయ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. మేడారంలో జరిగిన మంత్రిమండలి సమావేశం అనంతరం నిర్వహించిన ఈ ఉత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ఆదివాసీ సోదర సోదరీమణులందరికీ సమ్మక్క, సారలమ్మ జాతర శుభాకాంక్షలు తెలియజేశారు. నిరంతరం భక్తులు, పర్యాటకులు సందర్శించే విధంగా మేడారం ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని ప్రకటించారు. “ధీరత్వమే దైవత్వంగా మారిన చారిత్రక సత్యం మేడారం మహోత్సవం. గుడి లేని తల్లులను గుండెనిండా నింపుకుని జరుపుకునే అతిపెద్ద మేడారం జాతర కోసం చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తిగా సంతృప్తినిచ్చాయి. 2023 ఫిబ్రవరి 6వ తేదీన ఈ ఆలయాన్ని సందర్శించిన సందర్భంగా ప్రపంచానికి ఆదర్శంగా నిలిచే విధంగా ఈ ప్రాంతాన్ని తీర్చిదిద్దుతామని చెప్పాం. ఇచ్చిన మాట ప్రకారం సమ్మక్క, సారలమ్మ ఆలయాన్ని కుంభమేళాను తలపించే విధంగా, ఆదివాసీలనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా అందరినీ ఆకర్షించేలా తీర్చిదిద్దాం. ఇది ఒక అరుదైన సందర్భం.

...మిగతాది 2 లో




## సాధ్యమైనంత త్వరగా ఎన్నికలు

- చరిత్రలో మొట్టమొదటిసారిగా హైదరాబాద్ వెలుపల మేడారం సమ్మక్క-సారలమ్మ సన్నిధిలో రాష్ట్ర మంత్రివర్గ సమావేశం
- 143 కోట్లు మంజూరు చేసింది. మేడారం పుణ్యక్షేత్రం కోసం ఇప్పటికే 19 ఎకరాల భూ సేకరణ పూర్తి
- 2027 జూలై 27 నుంచి ఆగస్టు 3 వరకు జరగనున్న గోదావరి పుష్కరాలను సమగ్ర ప్రణాళికతో ఘనంగా నిర్వహించాలి
- ఎల్ అండ్ టీ సంస్థ నుంచి హైదరాబాద్ మెట్రో రైల్ టేకోవర్ అంశం పై సమగ్రంగా చర్చించిన మంత్రిమండలి
- నల్గొండ జిల్లా మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయ పరిధిలో లా కాలేజీ ఏర్పాటు చేయడానికి మంత్రిమండలి ఆమోదం

## టీఎంసీ పాలనకు ఇక ఫేర్ వెల్

- 15 ఏళ్లపాటు సాగిన మెగా జంగిల్ రాజ్ కు చరమగీతం పాడాలని అందరికీ ఉంది
- కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాకే బెంగాలీ భాషకు క్లాసికల్ లాంగ్వేజ్ స్టేటస్
- బెంగాల్ లో బీజేపీ అధికారంలోకి వస్తే మరింత అభివృద్ధి




జయభేరి, బెంగాల్ :

బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నేతృత్వంలోని టీఎంసీ ప్రభుత్వంపై ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి తీవ్ర విమర్శలు చేశారు. 15 ఏళ్లపాటు బెంగాల్ లో ఉన్న మహాజంగిల్ రాజ్ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని అన్నారు. బెంగాల్ ప్రజలు మార్పును కోరుకుంటున్నారని స్పష్టం చేశారు. టీఎంసీ పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని.. మమతా బెనర్జీ, ఆమె పార్టీని అధికారం నుంచి తొలగించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు.

## రౌడీయిజం చేస్తామంటే తాట తీస్తా..

- ప్రతిపక్షంలోకి వెళ్లడానికి సిద్ధంగా లేము



జయభేరి, విజయవాడ జనవరి 18 :

తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకులు అన్న ఎన్టీఆర్‌కి భారతరత్న పురస్కారం ఇవ్వాలని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. తెలుగు జాతి అభ్యున్నతి కోసం ఎన్టీఆర్ పనిచేశారని.. ఆయన అత్యున్నత పురస్కారం దక్కాలని ఆకాంక్షించారు. ఎన్టీఆర్ 30వ వర్ధంతి సందర్భంగా చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. ఎన్టీర్ పాలనలో బడుగులు, మహిళల కోసం ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారని చంద్రబాబు తెలిపారు. తెలుగువాడి ఆత్మగౌరవాన్ని నిలబెట్టేందుకే తెలుగుదేశం పార్టీని ఎన్టీఆర్ స్థాపించారని అన్నారు సీఎం చంద్రబాబు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా

...మిగతాది 2 లో





## న్యాయవ్యవస్థపై రాజకీయ పంజా..!?

2014 నుంచి 2018 వరకు ఉమ్మడి బార్ కౌన్సిల్... 2018 నుంచి ఇప్పటివరకు ఏడు సంవత్సరాలు పూర్తవుతున్న ఇంతవరకు ఎన్నికల ఊసే లేదు... సుప్రీంకోర్టు జోక్యం చేసుకున్న తరువాత ఇప్పుడు తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికలు..!

## మూసీ ప్రక్షాళనకు టీడీఆర్

### కొత్త అధ్యాయానికి ప్రభుత్వం శ్రీకారం



- చెరువుల పూర్తి స్థాయి FTL, MFL పరిధిలో ఉన్న భూములు వదులుకున్న నిర్మిత విస్తీర్ణానికి ఏకంగా 200 శాతం టీడీఆర్ మంజూరు
- చెరువులు లేదా నదుల బఫర్ జోన్‌లలో ఉన్న భూములను అప్పగిస్తే 300 శాతం టీడీఆర్ లభిస్తుంది

జయభేరి, హైదరాబాద్, జనవరి 17 :

హైదరాబాద్ పర్యావరణ పరిరక్షణలో ఒక కొత్త అధ్యాయానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. నగరం చుట్టూ ఉన్న చెరువులు, కుంటలు, నాలాలు, నదుల పరిరక్షణే ధ్యేయంగా రేవంత్ రెడ్డి సర్కారు అత్యంత కీలకమైన నిర్ణయం తీసుకుంది. ఇప్పుడు తీసుకొచ్చిన రూల్స్ వల్ల చెరువుల సంరక్షణతోపాటు ప్రతిష్టాత్మకంగా భావించే మూసీ నది అభివృద్ధి ప్రాజెక్టులో కదలిక రానుంది. టీడీఆర్‌లో మార్పులు చేర్పులు కేవలం ఆక్రమణ తొలగింపు మాత్రమే కాకుండా భూమిని కోల్పోయే పట్టాదారులకు ఊరట కల్పించేలా ఉన్నాయి. తెలంగాణ పురపాలక శాఖ విడుదల చేసిన జీవో నెంబర్ 16 ద్వారా భవన నిర్మాణ నిబంధనలు 2012లో కీలక సవరణలు చేసింది. సుప్రీంకోర్టు, ఎన్‌జీటీ ఆదేశాలతో

...మిగతాది 2 లో

## ముఖ్యమంత్రివా..? ముఠా నాయకుడివా..?

- రేవంత్ రెడ్డి రెండేళ్లుగా పాత బాసు ఆదేశాల మేరకే పనిచేస్తున్నారు
- రేవంత్ రెడ్డిపై కేటీఆర్ సంచలన కామెంట్స్



▶▶ మొదటిపేజీ తరువాయి

## తెలంగాణ కుంభమేళకు కొత్త రూపు

అద్భుతమైన సన్నివేశం. వంద రోజుల్లో పనులు పూర్తి చేయాలని చెప్పినప్పుడు అందరూ ఆశ్చర్యపోయారు. జాతర ప్రారంభమయ్యే జనవరి 28 నాటికి పూర్తి చేయాలని చెప్పాను. మేడారం ఆలయ పునరుద్ధరణ చేపట్టడం నాకు జీవితకాలం గుర్తుండిపోయే సందర్భం. జీవితకాలంలో ప్రజలకు ఏమైనా ఉపయోగపడే పని చేశామా అని వెనక్కి తిరిగి చూసుకున్నప్పుడు సంతృప్తినిచ్చే ఘట్టం ఇది. జీవితాంతం గుర్తుండిపోయే అరుదైన అవకాశం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోగానీ, తెలంగాణలోగానీ హైదరాబాద్ బయట మంత్రివర్గ సమావేశం నిర్వహించిన సందర్భం లేదు. అలాంటి సమావేశాన్ని ఆదివాసీ ఆరాధ్య దైవం సమ్మక్క, సారలమ్మ పుణ్యక్షేత్రమైన మేడారంలో నిర్వహించడంపై మంత్రివర్గ సహచరులందరూ సంతోషం వ్యక్తం చేశారు. మంగళవారం ఉదయం గుడిని ప్రారంభించి భక్తులకు అంకితం చేస్తాం" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. సమ్మక్క, సారలమ్మ మహాజాతర సందర్భంగా మేడారంలో నిర్వహించిన సాంస్కృతిక ఉత్సవాల్లో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, మంత్రివర్గ సహచరులు, ఎంపీలు, ప్రజా ప్రతినిధులతో కలిసి పాల్గొన్నారు.

## సాధ్యమైనంత త్వరగా ఎన్నికలు

పదవీకాలం పూర్తయిన మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లకు వీలైనంత తొందరగా ఎన్నికలు నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మంత్రిమండలి సమావేశం నిర్ణయించింది. రాష్ట్రంలో గడువు పూర్తయిన 116 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లు, వాటి పరిధిలోని 2,996 వార్డులు, డివిజన్లకు సాధ్యమైనంత త్వరగా ఎన్నికలు నిర్వహించాలని సమావేశం తీర్మానించింది. చరిత్రలో మొట్టమొదటిసారిగా హైదరాబాద్ వెలుపల మేడారం సమ్మక్క-సారలమ్మ సన్నిధిలో రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరిగింది. ముఖ్యమంత్రి అధ్యక్షతన మేడారంలో జరిగిన ఈ మంత్రిమండలి సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి డెడికేషన్ కమిషన్ ఇప్పటికే నివేదిక సమర్పించడం, రిజర్వేషన్లు కూడా ఖరారవడం, అలాగే ఫిబ్రవరి చివరి వారం నుంచి వివిధ స్థాయిల్లో విద్యార్థులకు పరీక్షలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో, సాధ్యమైనంత తొందరగా ఎన్నికలు పూర్తి చేయాలని మంత్రిమండలి భావించింది. మేడారం జంపన్న వాగులో నిరంతరం నీరు ఉండే విధంగా రామప్ప, లక్నవరం నుంచి గోదావరి నీటిని ఎత్తిపోతల ద్వారా తరలించేందుకు సంబంధించి రూ. 143 కోట్లు మంజూరు చేసింది. మేడారం పుణ్యక్షేత్రం కోసం ఇప్పటికే 19 ఎకరాల భూ సేకరణ పూర్తి కాగా, మరో 20 లేదా 21 ఎకరాల భూమిని సేకరించి భవిష్యత్ తరాలకు ఉపయోగపడే విధంగా అభివృద్ధి చేయాలని మంత్రిమండలి తీర్మానించింది. 2027 జూలై 27 నుంచి ఆగస్టు 3 వరకు జరగనున్న గోదావరి పుష్కరాలను సమగ్ర ప్రణాళికతో ఘనంగా నిర్వహించాలని నిర్ణయించింది. బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి పరీవాహక ప్రాంతంలోని పురాతన ప్రసిద్ధ దేవాలయాలను ఒక సర్క్యూట్ కింద ఆలయాల అభివృద్ధి, ఎకోటూరిజం దృష్టితో నివేదిక అందించేందుకు ఒక కన్సల్టెన్సీని నియమించాలని నిర్ణయించారు. మార్చి 31 నాటికి కన్సల్టెన్సీ అందించే నివేదికపై మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసి, మేడారంలో చేపట్టిన తరహాలోనే దేవాలయాలను శాశ్వత ప్రాతిపదికన అభివృద్ధి చేసి, పుష్కరాలను ఘనంగా నిర్వహించాలని మంత్రిమండలి తీర్మానించింది. ఎల్ అండ్ టీ సంస్థ నుంచి హైదరాబాద్ మెట్రో రైల్ టేకోవర్ అంశంపై సమగ్రంగా చర్చించిన మంత్రిమండలి, వచ్చే సమావేశం నాటికి తుది నిర్ణయం తీసుకోనుంది. ఈలోగా మెట్రో ఫేజ్ 2లో భాగంగా A, B విస్తరణలకు సంబంధించిన భూసేకరణను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని, అందుకు రూ. 2,787 కోట్లను కేటాయిస్తూ కేబినేట్ ఆమోదముద్ర వేసింది. హైదరాబాద్ ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి శిల్పా లేఅవుట్ వరకు సుమారు 9 కి.మీ. మేరకు హై లెవల్ బ్రిడ్జి నిర్మాణానికి కూడా ఆమోదం తెలిపింది. నల్గొండ జిల్లా మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయ పరిధిలో లా కాలేజీ ఏర్పాటు చేయడానికి మంత్రిమండలి ఆమోదం తెలిపింది.

## మూసీ ప్రక్షాళనకు టీడీఆర్

జలాశయాల పరిరక్షణకు ఈ నిర్ణయం తీసుకుంది. చెరువుల ఎఫ్టీఎల్, నదుల ఎంఎఫ్ఎల్, బఫర్ జోన్‌లలో ఉన్న పట్టా భూములను స్వాధీనం చేసుకునే క్రమంలో భూ యజమానులకు భారీగా నగదు పరిహారానికి ప్రత్యామ్నాయంగా టీడీఆర్‌ను ఇవ్వబోతోంది. ఈ సవరణలు కేవలం నోటిఫైడ్ ప్రాజెక్టులకు, అంటే హైడ్రా, హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీ వంటి సంస్థలు చేపట్టే పనులకు మాత్రమే వర్తిస్తాయి. ఇది తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్ పరిధిలోని 300 డివిజన్ల వరకు అంటే ఔటర్ రింగ్ రోడ్డు వరకు అమలులోకి రానుంది. గతంలో ఉన్న టీడీఆర్ నిబంధనలను ప్రభుత్వం మరింత వెసులుబాటు కల్పించింది. స్వచ్ఛందంగా భూమిని అప్పగించే వారికి ప్రోత్సాహకాలు పెంచింది. ఇప్పుడు విడుదల చేసిన ఉత్తర్వుల ప్రకారం పరిహారం మార్చింది. చెరువుల పూర్తి స్థాయి FTL, MFL పరిధిలో ఉన్న భూములకు, ఆ యజమాని వదులుకున్న నిర్మిత విస్తీర్ణానికి ఏకంగా 200 శాతం టీడీఆర్ మంజూరు చేస్తారు. చెరువులు లేదా నదుల బఫర్ జోన్‌లలో ఉన్న భూములను అప్పగిస్తే 300 శాతం టీడీఆర్ లభిస్తుంది. జవనరుల అభివృద్ధి, రహదారి విస్తరణ లేదా బఫర్ జోన్ వెలుపలి భూములను ప్రభుత్వం సేకరించాల్సి వస్తే ఏకంగా 400 శాతం టీడీఆర్ ఇవ్వనున్నారు. ప్రైవేటు భూముల్లో నాలా విస్తరణ చేపడితే, రోడ్డు విస్తరణకు ఇచ్చే విధంగా 400 శాతం టీడీఆర్ వర్తింపజేస్తారు. దీని వల్ల నిర్వాసితులు ప్రభుత్వం నుంచి నగదు కోసం ఎదురు చూడాల్సిన పని లేదు. టీడీఆర్ సర్టిఫికెట్ల ద్వారా మార్కెట్‌లో మంచి లాభం పొందే ఛాన్స్ ఉంది. గత ప్రభుత్వ హయాంలో దాదాపు 10వేల కోట్లకుపైగా విలువైన టీడీఆర్ సర్టిఫికెట్లు జారీ అయ్యాయి. దీని వల్ల మార్కెట్‌లో వాటి సరఫరా పెరిగింది. దీంతో డిమాండ్ పడిపోయింది. దీని వల్ల భూ యజమానులు టీడీఆర్ తీసుకోవడానికి అంగీకరించడం లేదు. కేవలం నగదు రూపంలోనే పరిహారం అడుగుతున్నారు. అందుకే రూల్స్ మార్చిన ప్రభుత్వం ఈ ఇబ్బందిని అధిగమించాలని చూస్తోంది. అందుకే బిల్డర్స్‌కు కొన్ని రూల్స్ పెట్టింది. హైదరాబాద్‌లో పది అంతస్తులకు మించిన భవనాలు నిర్మిస్తే టీడీఆర్ వినియోగించుకోవాలి. అంటే 11 అంతస్తు నుంచి నిర్మించే ప్రతి ఫ్లోర్‌కు చదరపు అడుగు విస్తీర్ణంలో పది శాతానకకి సమానమైన టీడీఆర్ కచ్చితంగా కొనుగోలు చేయాలి. ఈ రూల్ వల్ల మార్కెట్‌లో టీడీఆర్‌కు ఒక్కసారిగా డిమాండ్ పెరుగుతుందని ప్రభుత్వం భావిస్తుంది. టీడీఆర్‌లు చెల్లుబాటు అవుతాయని ప్రజలకు మేలు జరుగుతుందని అంచనా వేస్తున్నారు. టీడీఆర్ జారీ ప్రక్రియలో ఎటువంటి అక్రమాలు జరగకుండా ఉండేందుకు ప్రభుత్వ కఠినమైన రూల్స్ పెట్టింది. టీడీఆర్ ఇచ్చే ముందు ఇరిగేషన్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ స్థాయి అధికారుల నుంచి తప్పనిసరిగా క్లియరెన్స్ తీసుకోవాలి. భూ యజమాని అందుబాటులో లేకపోయినా లేదా టైటిల్ వివాదాలు ఉన్నా ఆ టీడీఆర్‌ను టీడీఆర్ బ్యాంకులో జమ చేస్తారు. వివాదం పరిష్కారమైన తర్వాత అసలు ఓనర్‌కు అప్పగిస్తారు. ఒక ఎకరం కంటే ఎక్కువ విస్తీర్ణం ఉన్న భూములకు టీడీఆర్ ఇవ్వాలంటే ముందస్తుగా రాష్ట్ర ప్రభుత్వ అనుమతి తీసుకోవాలి. భూమిని ఉచితంగా ప్రభుత్వానికి అప్పగించే సంస్థలకు మరిన్ని ఆఫర్లు ప్రకటించింది ప్రభుత్వం. వారు తమ ప్రాజెక్టులో సెట్ బ్యాక్‌ల సడలింపు ఉంటుంది. అదనపు అంతస్తుల నిర్మాణం, అదనపు నిర్మిత విస్తీర్ణంలో వెసులుబాటు పొందవచ్చు. ఏ నిబంధన అయినా సరే ఫైర్, ఎయిర్‌పోర్టు అథారిటీ రూల్‌స్‌కు అనుగుణంగానే ఉంటుంది.

## రౌడీయిజం చేస్తామంటే తాట తీస్తా..

మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలోని ఆయన విగ్రహానికి చంద్రబాబు పూలమాల వేసి నివాళులర్పించారు. ఎన్టీఆర్ పాలనలో బీసీలకు స్థానిక సంస్థల్లో 20 శాతం రిజర్వేషన్లు అమలయ్యాయని చంద్రబాబు గుర్తు చేశారు. మహిళలకు ఆస్తిలో సగం వాటా కల్పించిన ఘనత కూడా ఎన్టీఆర్‌కే దక్కుతుందని చంద్రబాబు పేర్కొన్నారు. NTRకి భారతరత్న పురస్కారం తెలుగు ప్రజల ఆకాంక్ష అని కచ్చితంగా భారతరత్న కోసం అన్ని విధాలుగా ప్రయత్నం చేస్తామని చంద్రబాబు వివరించారు. మళ్లీ ప్రతిపక్షంలోకి వెళ్లడానికి TDP సిద్ధంగా లేదని, తాను అధికారంలో కొనసాగి ఉంటే అభివృద్ధిలో ఏపీ ఎంతో ముందుకు వెళ్లేదని చంద్రబాబు పేర్కొన్నారు. కొంతమంది రాజకీయ పార్టీల ముసుగులో రౌడీయిజం చేస్తున్నారని.. రాష్ట్రంలో రౌడీయిజం చేస్తామంటే ఊరుకోమని సీఎం వార్నింగ్ ఇచ్చారు. కక్ష సాధించుకోవడానికి రాజకీయాల్లోకి రాలేదని..ఈ రాష్ట్రం ఏమవుతుందన్న వాళ్లకు 18 నెలల్లో మంచి ప్రభుత్వంతో సమాధానం చెప్పామని చంద్రబాబు పేర్కొన్నారు.

# న్యాయవ్యవస్థపై రాజకీయ పంజా..!?

**2014 నుంచి 2018 వరకు ఉమ్మడి బార్ కౌన్సిల్... 2018 నుంచి ఇప్పటివరకు ఏడు సంవత్సరాలు పూర్తవుతున్న ఇంతవరకు ఎన్నికల ఊసే లేదు... సుప్రీంకోర్టు జోక్యం చేసుకున్న తరువాత ఇప్పుడు తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికలు..! తెలంగాణ జూనియర్, సీనియర్ న్యాయవాదుల సంక్షేమ అభివృద్ధి లక్ష్యమే అంటూ ముందుకు సాగుతున్న... తెలంగాణ హైకోర్టు అడ్వకేట్ ఎంఏ ముజీబ్.. (తెలంగాణ బార్ కౌన్సిలర్ అభ్యర్థి)**

✍ జయభేరి, హైదరాబాద్ :



తెలంగాణ స్వరాష్ట్ర సాధనలో తెలంగాణ న్యాయవాదుల పాత్ర ఎంతో కీలకమైనది. స్వరాష్ట్రం కోసం న్యాయవాదులు మూకుమ్మడిగా ఉద్యమంలో పాల్గొని ఆనాడు తెలంగాణ ఉద్యమ సారధికి వారధిగా నిలిచారు. ఇది చరిత్ర. కానీ ఆ చరిత్రకు చెదలు పట్టే కాలం 2014 నుంచి మొదలైంది అని చెప్పవచ్చు. ఎందుకంటే 2014 నుంచి 2018 వరకు స్వరాష్ట్రం వచ్చిన తర్వాత కూడా ఉమ్మడి బార్ కౌన్సిల్ కొనసాగింది. 2018లో తెలంగాణ బార్ కౌన్సిల్ నూతనంగా ఏర్పాటు జరిగింది. 2018 నుంచి ఇప్పటివరకు అంటే ఏడు సంవత్సరాల పైన బార్ కౌన్సిల్ ఎలక్షన్ నిర్వహించకపోవడంపై గౌరవ సుప్రీంకోర్టు గట్టి చురకలు అంటించడంతో తప్పని పరిస్థితుల్లో ఇప్పుడు తెలంగాణ బార్ కౌన్సిల్కు ఎన్నికలు జరుగుతున్నాయి. వాస్తవానికి రాజ్యాంగం చట్టం ప్రకారం నూతనంగా ఏర్పాటైన బార్ కౌన్సిల్ రెండు సంవత్సరాల కంటే ఎక్కువగా ఉండకూడదు. రెండు సంవత్సరాల తర్వాత మళ్లీ ఎన్నికలు నిర్వహించి ఐదు సంవత్సరాల వరకు కాల వ్యవధి ఉంటుంది. కానీ దీనికి విరుద్ధంగా 2018 నుంచి ఇప్పటివరకు ఏడు సంవత్సరాల దాకా న్యాయవ్యవస్థపై రాజకీయ పంజ విసిరిందని చెప్పక తప్పదు. న్యాయవ్యవస్థ మూలమైన నూతన రాష్ట్రంలో బార్ కౌన్సిల్ ఎలక్షన్ పక్కన పెడితే జూనియర్ న్యాయవాదుల సంక్షేమం అభివృద్ధి పూర్తిగా మరుగున పడిపోయిందని తెలంగాణ బార్ కౌన్సిల్ అభ్యర్థి ఎంఏ ముజీబ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇక ఇదే విషయంపై బార్ కౌన్సిల్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎంఏ ముజీబ్ ను ప్రశ్నించిన జయభేరి ప్రతినిధి.. అనేక విషయాలను బయటపెట్టారు.

వాస్తవానికి తెలంగాణ బార్ కౌన్సిల్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన ఎంఏ ముజీబ్ 10 సూత్రాలతో ఎన్నికల బరిలో నిలబడుతున్నారు. ముఖ్యంగా తెలంగాణ జూనియర్ న్యాయవాదులకు ఆర్థిక భరోసాను కల్పించేందుకు 15, వేల రూపాయలు వారికి నెల "జీవన భృతి"గా మూడు సంవత్సరాల వరకు అందించాలి, తెలంగాణ న్యాయవాదులు ఎన్రోల్మెంట్ "డిజిటల్ లైబ్రరీ"ని ప్రతి ఒక్క తెలంగాణ న్యాయవాదికి అందుబాటులో ఉంచాలి, తెలంగాణ న్యాయవాదులకు ఆరోగ్యశ్రీ తరహాలో న్యాయ ఆరోగ్యశ్రీ సంక్షేమ పథకాన్ని తెలంగాణ న్యాయవాదుల కుటుంబాలకు అండగా ఉచిత "న్యాయ ఆరోగ్య సంక్షేమ పథకం" కావాలి, ముఖ్యంగా తెలంగాణ న్యాయవాదులపై అనేకమైన దాడులు జరుగుతున్న నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో ఇంతవరకు అడ్వకేట్ రక్షణ కొరకు ఎలాంటి చట్టం లేకపోవడం బాధాకరమంటూ "అడ్వకేట్ ప్రొడక్షన్" ఏర్పాటు చేయాలి, 65 సంవత్సరాలు పైన పడిన తెలంగాణ న్యాయవాదులందరికీ గౌరవ వేతనంగా "న్యాయవాద పెన్షన్" 20 వేల రూపాయల వరకు అందించాలి. తెలంగాణ న్యాయవాద వృత్తిలో అర్హులైన న్యాయవాదులు అందరికీ గృహ నిర్మాణం పథకం కింద తెలంగాణ "న్యాయవాదులకు ఉచిత గృహ నిర్మాణ పథకం" ఏర్పాటు చేయాలి, తెలంగాణ న్యాయవాదులకు "వెల్ఫేర్ ఫండ్స్"ను ప్రభుత్వమే భరించుకోవాలి, తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటు అయిన దగ్గర నుంచి ఇంతవరకు లాయర్ అకాడమీ ఏర్పాటు చేయలేదు కచ్చితంగా "లాయర్ అకాడమీ" ఏర్పాటు చేయాలి, తెలంగాణ రాష్ట్రంలో న్యాయస్థానంలో ఎలాంటి కేసులైన పెండింగ్ లేకుండా త్వరితగతిన పరిష్కరించుకునే విధంగా "ప్రత్యేక సాఫ్ట్వేర్ "ను ఏర్పాటు చేసి తెలంగాణ ప్రజలకు న్యాయాన్ని త్వరితగతిన అందించాలి. చివరగా తెలంగాణ న్యాయవాదులు అందరికీ వయస్సుతో సంబంధం లేకుండా వెల్ఫేర్ ఫండ్స్ ను కచ్చితంగా అందించాలని ఇలా పది సంక్షేమ అభివృద్ధి తెలంగాణ న్యాయవాదుల కోసం తాను గత 30 సంవత్సరాల నుంచి న్యాయవాద వృత్తిలో కొనసాగుతూ బడుగు బలహీన వర్గాలకు గొంతుకగా మారి న్యాయసహాయాన్ని అందించే విధానంలో ముందు నడుస్తున్నారు. ముఖ్యంగా ఈసారి జరగబోయే తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికల్లో "ఉమెన్ రిజర్వేషన్ ఏర్పాటు" చేయడం ఇదే మొదటిసారి. ముఖ్యంగా ఐదుగురు సభ్యులు వల్ల మహిళ రిజర్వేషన్లు ఇద్దరు కో ఆప్షన్ తో ఎన్నికగాక మరో ముగ్గురు ఎన్నిక ద్వారా ఎన్నికయ్యే అవకాశం ఉంటుంది.



✍ కడారి శ్రీనివాస్
జయభేరి సీనియర్ జర్నలిస్ట్,
98489 62799
కవి రచయిత, గాయకుడు,
తెలంగాణ ఉద్యమకారుడు,
గిడుగు రామ్మూర్తి అవార్డు గ్రహీత

### తెలంగాణ బార్ కౌన్సిల్ అభ్యర్థి ఎంఏ ముజీబ్ కు ఎందుకు ఓటెయ్యాలి!?

తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్రం 2014లో ఏర్పాటు అయిన దగ్గర్నుంచి అటు తెలంగాణ ఉద్యమంలోనూ తెలంగాణ న్యాయవ్యవస్థకు వెన్నుదన్నుగా నిలబడుతూ ఎన్నో సమస్యలను తన సమస్యగా పరిగణిస్తూ సమస్యల పరిష్కారానికి పోరాటం చేసిన చరిత్ర తెలంగాణ అడ్వకేట్ ఎంఏ ముజీబ్ కు ఉంది. మైనారిటీ బడుగు బలహీన వర్గాలకు ఆయన న్యాయ వ్యవస్థకు ఊపిరిగా పనిచేసిన చరిత్ర ఆయనది. వాస్తవానికి ఇప్పుడు జరుగుతున్న బార్ కౌన్సిల్ ఎలక్షన్ సుప్రీంకోర్టు చొరవ తీసుకున్న తర్వాతనే జరగడం గమనార్హం. ఇప్పటికైనా న్యాయవ్యవస్థను బతికించే విషయంలో అటు రాజకీయ నాయకులు చట్టానికి లోబడి పని చేయాలి. న్యాయవ్యవస్థపై రాజకీయ పెత్తనం అసలు ఉండకూడదు. నూతన రాష్ట్రంలో అన్యాయం అయిపోయింది కేవలం తెలంగాణ న్యాయవాదులే అంటూ ఆయన తన అసహనాన్ని వ్యక్తం చేశారు. అలాగే తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికల్లో తెలంగాణ న్యాయవాదులందరూ తనకు మద్దతు ఇస్తూ మొదటి ప్రాధాన్యత ఓటును తనకు వేయాలని అందుకు తగిన అర్హుడిని నేనేనని 10 అంశాలతో తెలంగాణ న్యాయవాదుల అభివృద్ధి సంక్షేమానికి పోరాటం చేస్తున్నానని ఆయన ఆశ భావాన్ని వ్యక్తం చేశారు. ఏ చరిత్ర చూసినా ఏముంది గర్వ కారణం అని మహాకవి చెప్పిన వాగ్దానం ప్రకారం తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత 2014 నుంచి 2018 వరకు ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నాం. ఆ తర్వాత 2018 లో ఏర్పాటైన బార్ కౌన్సిల్ కేవలం రెండు సంవత్సరాల పరిధి మాత్రమే ఉన్నదానిని ఏడు సంవత్సరాల వరకు కొనసాగించిన ఈ రాజకీయ నాయకుల పనితీరుకు నిదర్శనం. అందుకే గౌరవ సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారంగా ఇప్పుడు జరుగుతున్న ఎన్నికలు రాజకీయాలకు దూరంగా ఉండాలి. ప్రజల కోసం ఎవరైనా పని చేసే సేవకులుగా ఉన్నప్పుడే ప్రజాస్వామ్యం పరిణవిల్లుతుంది. న్యాయ వ్యవస్థలో అధికారం కోసం కాకుండా ప్రజలకు సేవ చేసే విధంగా బడుగు బలహీన వర్గాలకు అండదండగా ఉంటూ ఎన్నో సమస్యలకు తన విజ్ఞానంతో పరిష్కారాన్ని చట్టానికి లోబడి అందిస్తున్న తెలంగాణ అడ్వకేట్ బార్ కౌన్సిల్ అభ్యర్థి ఎంఏ ముజీబ్ పోటీ చేస్తున్న నేపథ్యంలో క్రమసంఖ్య 90 ఇది గుర్తుపెట్టుకుని ప్రతి ఒక్కరు మద్దతు అందించాలని అభ్యర్థిస్తున్నారు.

## ముఖ్యమంత్రివా..? ముఠా నాయకుడివా..?



✍ జయభేరి, హైదరాబాద్ :


తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన విమర్శలు చేశారు. ''ముఖ్యమంత్రివా..? ముఠా నాయకుడివా..?'' అని సీఎం రేవంత్ రెడ్డిని కేటీఆర్ ప్రశ్నించారు. ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి చేసిన కామెంట్‌స్‌పై కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగానే కాకుండా, హోం మంత్రిగా ఉన్నాడనే సోయి కూడా లేకుండా బీఆర్ఎస్ జెండా గద్దెలను ధ్వంసం చేయాలంటారా? అని ప్రశ్నించారు. ''శాంతిభద్రతలను కాపాడాల్సిన రాజ్యాంగబద్ధమైన బాధ్యతను మరిచి, అసాంఘిక చర్యలను, నేరాలను ప్రోత్సహించేలా మాట్లాడటానికి కనీసం సిగ్గనిపించడం లేదా..?'' అని కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. లా అండ్ ఆర్డర్ నిర్వహణలో పదేళ్లపాటు దేశానికే ఆదర్శంగా నిలిచిన తెలంగాణలో నేడు అరాచక పర్వానికి ద్వారాలు తెరిచే వారు రాజ్యమేలడం తెలంగాణకు పట్టిన దరిద్రం అని ఆరోపణలు చేశారు. ''తెలంగాణ ప్రజల గుండెలనిండా గులాబీజెండాపై చెక్కుచెదరని అభిమానాన్ని చూసి ముఖ్యమంత్రి మైండ్ బ్లాక్ అయినట్టు స్పష్టమవుతోంది. రెండేళ్లలోనే అట్టర్ ఫ్లాప్ పాలనతో పీకల్లోతు ప్రజావ్యతిరేకతను మూటగట్టుకున్న రేవంత్ రెడ్డికి పూర్తిగా మతిభ్రమించిందని ఇవాల్టి సభ సాక్షిగా తేలిపోయింది. సోషల్ మీడియాలో చిన్న పోస్టు పెడితేనే ఆగమేఘాల మీద కేసులు పెట్టి, అరెస్టులు చేసే పోలీసుశాఖ, రాష్ట్ర డీజీపీ... ఈరోజు ముఖ్యమంత్రి చేసిన ఈ తీవ్రమైన వ్యాఖ్యలపై చర్య తీసుకోవాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నాం'' అని కేటీఆర్ పేర్కొన్నారు. ఒక కాంగ్రెస్ ముఖ్యమంత్రిగా ఉండి, తెలుగుదేశం పార్టీ పాట పాడటం వెనక ఉన్న అసలు కుట్ర కూడా తెలంగాణ సమాజానికి ఈరోజు అర్థమైందని కేటీఆర్ అన్నారు. గత రెండేళ్లుగా పాతబాసు ఆదేశాల మేరకే తెలంగాణకు తీరని నష్టంచేసేలా జలహక్కులను కాలరాశారని ఆరోపించారు. ఈరోజు చేసిన ప్రకటనతో రేవంత్ నిజస్వరూపం బట్టబయలైందని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ మునిగిపోయే నావ అని స్పష్టమవడంతోనే దాని నుంచి ఏ క్షణానైనా బయటకు దూకేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నట్టు కూడా రుజవవుతోందని ఆరోపించారు. బీఆర్ఎస్‌ను రాజకీయంగా ఎదుర్కొలేక సీఎం రేవంత్ రెడ్డి ఓవైపు బీజేపీతో చీకటి ఒప్పందాలు చేసుకుంటున్నారని... మరోవైపు తెలంగాణ ప్రజలు తరిమికొట్టిన టీడీపిని ఈ గడ్డపైకి తెచ్చేందుకు పన్నాగాలు చేస్తున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి ప్రయత్నాలను నాలుగు కోట్ల సమాజం తప్పకుండా తిప్పికొడుతుందని అన్నారు. నీళ్ల నుంచి మొదలుకుని నిధులు, నియామకాల వరకూ తెలంగాణను పాతాళంలోకి నెట్టిన కోవర్టు రాజకీయాలకు, రాష్ట్రానికి చేసిన ద్రోహానికి సీఎం రేవంత్ భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని అన్నారు.

## టీఎంసీ పాలనకు ఇక ఫేర్ వెల్

హూగ్లీ జిల్లా సింగూర్ లో నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. టీఎంసీ ప్రభుత్వం రాష్ట్రంలోని యువత, మహిళలు, రైతులు, మత్స్య కారులకు శత్రువుగా మారిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. కేవలం భారతీయ జనతా పార్టీ(బీజేపీ) మాత్రమే బెంగాల్ లో అభివృద్ధిని తీసుకొస్తుందని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు రాష్ట్రంలో అమలు కాకుండా టీఎంసీ ప్రభుత్వం అడ్డుపడుతోందని ప్రధాని మోదీ తెలిపారు. "ఇక్కడకు నా తల్లులు, చెల్లెమ్మలు, రైతులు అందరూ వచ్చారు. అందరూ ఒకటే ఆశతో వచ్చారు. మార్పు కోరుకుంటున్నారు. 15 ఏళ్లపాటు సాగిన మెగా జంగిల్ రాజ్ కు చరమగీతం పాడాలని అందరికీ ఉంది. ఇప్పటికే బిహార్ లో జంగిల్ రాజ్ ను బీజేపీ ఆపేసింది. ఇప్పుడు వెస్ట్ బెంగాల్ లోనూ బీజేపీ కి ఫేర్ వెల్ ఇచ్చేందుకు బీజేపీ సిద్ధం అవుతోంది" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. అప్పట్లో దిల్లీలో ఓ ప్రభుత్వం(అరవింద్ కేజ్రీవాల్ సారథ్యంలోని ఆమ్ ఆద్మీ పార్టీ) ఉండేదని ఆ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ పథకాలను అమలు చేసింది. కానీ ఆ ప్రభుత్వాన్ని అక్కడి ప్రజలు తిరస్కరించారు. ఇప్పుడు దిల్లీలో డబుల్ ఇంజిన్ సర్కార్ ఉంది. మరి బెంగాల్ లోనూ టీఎంసీ ప్రభుత్వాన్ని శిక్షించి ఇక్కడ కూడా డబుల్ ఇంజిన్ సర్కార్ ను ఏర్పాటు చేసుకుందామా..? అని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాకే బెంగాలీ భాషకు క్లాసికల్ లాంగ్వేజ్ స్టేటస్ అందించామని.. అంతకుముందు కాంగ్రెస్ అధికారంలోని యూపీఏ ప్రభుత్వం ఆ పని చేయలేదని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. అలాగే దుర్గా పూజకు యూనెస్కో స్టేటస్ కూడా తమ ప్రభుత్వ కృషి వల్లనే సాధ్యమైందని పేర్కొన్నారు. బెంగాల్ అభివృద్ధి చెందేందుకు అన్ని రకాల ప్రకృతి వనరులు ఉన్నాయని .. రాష్ట్రంలోని ప్రతి జిల్లాకు ఏదో ఒక ప్రత్యేకత ఉందని స్పష్టం చేశారు. బెంగాల్ లో బీజేపీ అధికారంలోకి వస్తే మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు.

# ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి

- అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన
- ఇక్కడి విద్యార్థులకు జపనీస్, జర్మన్ భాషలను బోధించేందుకు ఒప్పందాలు
- ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అత్యధిక ప్రాధాన్యత
- పేద ప్రజలకు నాణ్యమైన విద్య, వైద్యం అందించడమే లక్ష్యం
- భద్రాచలం రాముల వారి ఆలయాన్ని అభివృద్ధి చేస్తా



**జయభేరి, ఖమ్మం :**

ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీలో దాదాపు 362 కోట్ల రూపాయల విలువైన వివిధ అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. మున్నేరు నుంచి పాలేరు లింక్ కెనాల్, ఏదులాపురంలోని జేఎన్‌టీయూ కళాశాలకు శంకుస్థాపన చేశారు. కూసుమంచిలో వంద పడకల ఆసుపత్రి, మద్దులపల్లిలో నూతన మార్కెట్ యార్డు, నూతనంగా నిర్మాణం పూర్తి చేసుకున్న ఏదులాపురం నర్సింగ్ కాలేజీని ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, మంత్రులు, ఎంపీలు, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం ప్రభుత్వ నర్సింగ్ కాలేజీ విద్యార్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని నర్సింగ్ విద్యార్థులను ఉద్దేశించి ముఖ్యమంత్రి మాట్లాడారు. వివిధ దేశాల్లో ఉన్న ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవడానికి నర్సింగ్ విద్యార్థులకు జపనీస్, జర్మన్ భాషలు నేర్చుకునేలా ప్రభుత్వం అవసరమైన కార్యాచరణను రూపొందిస్తుందని ముఖ్యమంత్రి తెలిపారు. "జపాన్, జర్మనీ వంటి దేశాల్లో ఇంజనీరింగ్ కంటే నర్సింగ్ విద్యార్థులకు అత్యధిక డిమాండ్ ఉంది. భాష ఒక్కటే అడ్డంకిగా మారిన నేపథ్యంలో ఇక్కడి విద్యార్థులకు జపనీస్, జర్మన్ భాషలను బోధించేందుకు ఒప్పందాలు కుదుర్చుకున్నాం. త్వరలోనే నర్సింగ్ కాలేజీలకు ఆ భాషలను బోధించే ఉపాధ్యాయులను పంపిస్తాం. ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అత్యధిక ప్రాధాన్యతనిస్తోంది. పేద ప్రజలకు నాణ్యమైన విద్య, వైద్యం అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం. సమాజంలో వైద్య వృత్తికి, వైద్యులకు ఎంతో ప్రాముఖ్యత ఉంటుంది. అలాంటి వృత్తిలో ఉన్నవారు వ్యక్తిగతంగా కష్టనష్టాలు ఎదురైనప్పటికీ నిరుపేదలకు సేవలందించడంలో నిర్లక్ష్యం వహించరాదు. నిరుపేదలకు సేవలందించడం ఒక బాధ్యతగా భావిస్తూ నర్సింగ్ వృత్తిలో రాణించి దేశ ప్రతిష్టను మరింత పెంచాలి. నాణ్యమైన విద్య అందించడంలో ప్రభుత్వపరంగా తీసుకోవాల్సిన అన్ని చర్యలు తీసుకుంటాం" అని తెలిపారు. అనంతరం ముఖ్యమంత్రి మంత్రివర్గ సహచరులతో కలిసి మద్దులపల్లిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. రాష్ట్రంలో రేషన్ కార్డు లేని ఎవరైనా దరఖాస్తు చేసుకుంటే కార్డులు మంజూరు చేస్తామని ప్రకటించారు. అయోధ్యలోని రామమందిరాన్ని తలపించే విధంగా భద్రాచలం రాముల వారి ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని వెల్లడించారు.



## ముఖ్యమంత్రి బృందం దావోస్ పర్యటన

**జయభేరి, హైదరాబాద్ :**

ప్రపంచ ఆర్థిక ఫోరం వార్షిక సమావేశాల్లో పాల్గొనేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రతినిధి బృందం స్విట్జర్లాండ్‌లోని దావోస్ పర్యటనకు బయలుదేరనుంది. సోమవారం ఉదయం మేడారంలో పునర్నిర్మించిన సమ్మక్క-సారలమ్మ గద్దెల వద్ద ముఖ్యమంత్రి పూజలు నిర్వహించి మహా జాతరను ప్రారంభిస్తారు. ఉదయం 8 గంటలకు అక్కడి నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి హైదరాబాద్ చేరుకుంటారు. ఉదయం 9.30 గంటలకు శంషాబాద్ విమానాశ్రయం నుంచి ముఖ్యమంత్రి గారు దావోస్‌కు బయలుదేరుతారు. ముఖ్యమంత్రితో పాటు మంత్రులు శ్రీధర్ బాబు దుద్దిళ్ల, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శులు జయేష్ రంజాన్, సంజయ్ కుమార్, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి దావోస్ పర్యటనకు వెళ్తున్నారు. జనవరి 20 నుంచి నాలుగు రోజుల పాటు దావోస్‌లో జరిగే సదస్సులో ముఖ్యమంత్రి ప్రముఖ కంపెనీల సీఈఓలు, అంతర్జాతీయ స్థాయి పెట్టుబడిదారులు, వివిధ రంగాల ప్రతినిధులతో విస్తృత స్థాయి భేటీలు నిర్వహించనున్నారు. దావోస్‌లో తెలంగాణ పెవిలియన్ వేదికగా గూగుల్, సేల్స్‌ఫోర్స్, యూనిలీవర్, హనీవెల్, లోరియల్, నోవార్టిస్, టాటా గ్రూప్, డీపీ వరల్డ్, ఇన్ఫోసిస్, సిస్కో వంటి ప్రముఖ సంస్థల అధినేతలతో ముఖ్యమంత్రి విడివిడిగా భేటీ అవుతారు. అలాగే పలు రౌండ్‌టేబుల్ సమావేశాల్లో పాల్గొంటారు. తెలంగాణలో పెట్టుబడులు, పరిశ్రమల విస్తరణ, ఐటీ, ఏఐ, లైఫ్ సైన్సెస్, తయారీ రంగాల్లో పెట్టుబడులపై ప్రధానంగా చర్చలు జరుపుతారు. "తెలంగాణ రైసింగ్ 2047" విజన్‌ను, రాష్ట్రంలో వివిధ రంగాల అభివృద్ధికి ఉన్న అనుకూలతలను దావోస్ వేదికగా ప్రపంచానికి చాటి చెప్పాలని ముఖ్యమంత్రి ఇప్పటికే అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ పర్యటన ద్వారా తెలంగాణను ప్రపంచ పెట్టుబడి గమ్యస్థానంగా మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా ప్రభుత్వం ముందుకెళ్తోంది.

# కాలుష్య కోరల్లో మునిగిన నాగులపల్లి గ్రామం

- మురుగు నీటి వాసనతో ప్రజలు బెంబేలు
- విష వాయువు కలుషిత నీటితో మూగ జీవుల మృత్యువాత
- తరచూ రోగాల భారిన పడుతున్న ప్రజలు
- మురుకి నీటిని సేవించి మూగజీవాల మృత్యువాత
- శివాలయం దగ్గర పూజకు వెళ్లే భక్తులకు తీవ్రమైన దుర్వాసన
- భూగర్భ జలాల్లోకి ఇంకిపోతున్న నీరు
- సంబంధిత అధికారులు, నాయకులు స్పందించి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలన్న గ్రామస్తులు




**జయభేరి, షాద్ నగర్, జనవరి 18 :**

కాలుష్యకరల్లో మునిగిన నాగులపల్లి గ్రామం. మురుగు నీరుతో మృత్యువాత పడుతున్న మూగ జీవాలు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ పరిధిలోని నాగులపల్లి గ్రామం షాద్ నగర్‌కు కూత వేటు దూరంలో ఉంది. నాగులపల్లి గ్రామానికి జనంపేట (ఫరూక్ నగర్) డ్రైనేజీ వాటర్ నాగులపల్లి దగ్గర వచ్చి చేరుతుంది దీనివల్ల దుర్గంతం వెలువడుతుంది పాడి పశువులకు మంచినీళ్లు బదులు మురుగు నీరు తాగే పరిస్థితి ఏర్పడింది. అదేవిధంగా నాగులపల్లి గ్రామ ప్రజలకు మురుగు నీరు వల్ల రహదారి వెంట వెళ్లడంతో దుర్వాసన రావడం ప్రయాణికులకు వాహనదారులు ముక్కు మూసుకుని వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. పక్కనే శివాలయం వారం వారం పూజలకు వెళ్ళే భక్తులు ఆలయ ఆవరణంలో కంపు చెత్త చెదారం పొల్యూషన్ నీరు ఉండటం పట్ల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై గ్రామస్తులు పత్రిక ద్వారా అధికారులకు నాయకుల దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకునే నాధుడే లేడని ఇంత జరుగుతున్న అధికారులు కానీ! నాయకులు కానీ! ఇటువైపు కన్నెత్తి కూడా చూడటం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామస్తులు కాలుష్యం వల్ల అనేక వ్యాధుల భారిన పడాల్సిన పరిస్థితులు ఏర్పాడుతున్నాయి. మూగజీవాలు మురుగునీరు తాగడం వలన మృత్యువాత పడుతున్నాయి. దీని ద్వారా పాడి రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందని ఇప్పటికైనా నాయకులు సంబంధిత అధికారులు స్పందించి కాలుష్య నివారణకు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.




## డాక్టర్ నక్క అఖిలేష్ యాదవ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ పట్టణానికి ఖిల్లా బజారుకు చెందిన వనం సాంబయ్య నా చిన్ననాటి మిత్రుడు అతనికి ఆరోగ్యం బాగా లేనందున ఫౌండేషన్ తరపున 5000 రూపాయలు అతనికి చెక్కు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నేతాల వెంకటేష్ యాదవ్ చేతుల మీదుగా చెప్పి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షులు నక్క వెంకటేశ్వర్ యాదవ్ కోశాధికారి నక్క అన్వేష్ యాదవ్ వనం జగదీశ్వర్ పులిజాల శంకర్ పంగ అజయ్ ఎం శంకర్ గంజి శీను గంజి అంజి నిమ్మల గణేష్ ఉన్న రాజు నక్క రోహిత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు ఫౌండేషన్ ఆధ్వర్యంలో భవిష్యత్తులో మెడికల్ క్యాంప్స్ పేద విద్యార్థులకు ఆరోగ్య విషయాలు బాధపడుతున్న వారికి ఫౌండేషన్ సహాయం చేస్తుంది.

## మృతుని కుటుంబానికి బియ్యం అందజేత



**జయభేరి, తుర్కపల్లి, జనవరి 18 :**

తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన పెండెం రవీందర్ నేత మరణించడంతో ఆయన కుటుంబానికి గ్రామ యువకుడు గోగికార్ శ్రీను 25 కిలోల బియ్యాన్ని కుటుంబ సభ్యులకు అందజేసి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో 8వ వార్డు సభ్యురాలు తరుణ్ సుమని శ్రీహరి, పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు పెండెం జ్ఞానేశ్వర్, బలరాం, రాములు, శంకర్, బాలరాజు, కృష్ణ, ఆకుల భాస్కర్, సాయిన వీన్, విశాల్ తదితరులు పాల్గొన్నారు.


## ఉచిత జైపూర్ ఫుట్ కాలిపర్ క్యాంప్



**జయభేరి, హైదరాబాద్ :**

హైదరాబాద్ నగరంలోని మార్వాడి యువ మాంచ్ గ్రేటర్ హైదరాబాద్ ఆధ్వర్యంలో శారీరకంగా దివ్యాంగులైన వారికి ఉపయోగపడే విధంగా ఉచితంగా జైపూర్ ఫుట్ కాలిపర్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ క్యాంప్‌ను 2026 జనవరి 18 నుండి 25 వరకు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు బేగంబజార్, ఫీల్‌ఖానా, రాజధాని హోటల్ వెనుక ఉన్న విష్ణు ఫైర్ వర్క్స్ ప్రాంగణంలో నిర్వహిస్తున్నారు అని నిర్వహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి హాజరై, దివ్యాంగులకు జైపూర్ ఫుట్ కాలిపర్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దివ్యాంగుల జీవితాల్లో వెలుగు నింపే ఇలాంటి సేవా కార్యక్రమాలు అభినందనీయం. మార్వాడి యువ మాంచ్ చేస్తున్న ఈ సేవా కార్యక్రమం ఎంతో ప్రేరణాత్మకం" అని అన్నారు. ఈ కార్యక్రమాన్ని మార్వాడి యువ మాంచ్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు రాజేశ్ బాలర్, ప్రాజెక్ట్ హెడ్ ప్రవీణ్ కోఠారి, ధీరజ్ చోరడియా, మహావీర్ బాగ్రేచా తదితరులు విజయవంతంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సంజయ్ కాలేరు జై నవీన్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మీడియా భాగస్వామిగా భారత సమచార్ వ్యవహరిస్తోంది. ఈ క్యాంప్ ద్వారా అనేక మంది దివ్యాంగులు ఉచితంగా జైపూర్ ఫుట్ కాలిపర్ పొందుతూ కొత్త జీవితం ప్రారంభించుకునే అవకాశం లభిస్తుందని నిర్వాహకులు తెలిపారు.

## అటవీ ప్రాంతాన్ని పరిశీలించిన డిఎస్పి



**జయభేరి, తుర్కపల్లి, జనవరి 18 :**

తుర్కపల్లి మండలం ఇబ్రహీంపూర్ గ్రామ శివారులో పులి రెండు దూడలను చంపిన ప్రదేశాన్ని ఆదివారం డిఎస్పి శ్రీనివాస్ నాయుడు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అటవీ శాఖ అధికారులతో కలిసి ముందస్తు చర్యలపై సూచనలు చేశారు. సమీప గ్రామస్తులను కూడా అప్రమత్తం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట రూరల్ సిఐ మాదాసు శంకర్ గౌడ్, ఎస్ఐ మహమ్మద్ తకియోద్దీన్, అటవీ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# బల ప్రదర్శనలు చేస్తే టికెట్టు ఇవ్వం

- బిఆర్ఎస్ హయంలో అవినీతి
- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**జయభేరి, షాద్ నగర్, జనవరి 18 :**

టికెట్ల కేటాయింపు విషయంలో బల ప్రదర్శన చేసే నాయకుల కన్నా, వార్డులో ఉండి నిరంతరం పనిచేసే వారికే ప్రాధాన్యతను ఇస్తామని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఆదివారం షాద్ నగర్ లో నిర్వహించిన విలేఖరుల సమావేశం లో అయన మాట్లాడుతు మున్సిపాలిటీ ఎన్నికలకు సంబంధించి ఎలాంటి రాజకీయాలకు ఆస్కారం ఇవ్వమని, నిజాయితీతో గెలుస్తామని, సత్తా చాటుతామని అన్నారు. టికెట్ల కేటాయింపు విషయంలో బల ప్రదర్శన చేసే నాయకుల కన్నా, వార్డులో ఉండి నిరంతరం పనిచేసే వారికే ప్రాధాన్యతను ఇస్తామని వెల్లడించారు. మున్సిపల్ చైర్మన్ పీఠం ఈసారి కచ్చితంగా కాంగ్రెస్ పార్టీదేనని ఆయన స్పష్టం చేశారు. గత ఎన్నికల్లో నమ్మి అధికార పీఠాన్ని ఇచ్చిన వార్డుల అభివృద్ధికి బీఆర్ఎస్ చేసింది ఏమీ లేదని, అధికారంలోకి వచ్చిన రెండేళ్ల లోనే తాము ఎంతో అభివృద్ధి చేశామని అన్నారు. ఈ విషయం వార్డుల్లో ఉండే ప్రజలందరికీ తెలుసు అని ఆయన స్పష్టం చేశారు. ప్రజలు కచ్చితంగా తమవైపే ఉంటారని ఆయన వ్యక్తం చేశారు.

బిఆర్ఎస్ హయంలో అవినీతి

గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గత మున్సిపాలిటీ పాలకులు ఎన్ని అవినీతి అక్రమాలకు పాల్పడ్డారు.. పట్టణ ప్రజలకు తెలుసని అన్నారు. ముఖ్యంగా గత పాలకుల మాదిరిగా తమ ప్రభుత్వం హయాంలో ఎవరి ఇండ్లు కూలగొట్టమని, ఎవరి వద్ద డబ్బులు వసూలు చేయమని, కంకర పోసి కమిషన్లు అడగమని అన్నారు. నిష్పక్షపాతమైన ప్రజా పరిపాలన అందిస్తామని వసూళ్లకు పాల్పడేవారిని ఉపేక్షించమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. నిజాయితీగా ప్రజాసేవకు కట్టుబడిన వారికి మాత్రమే కాంగ్రెస్ బిఫార్మ్ ఇస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నేతలు మహమ్మద్ అలీ ఖాన్ బాబాయ్, అగునూరు విశ్వం, రఘు నాయక్, అగునూరు బస్వం, అందే మోహన్ తదితరులు పాల్గొన్నారు..

## తెలుగుజాతికి చెరగని ముద్ర వేసుకున్నది స్వర్గీయ నందమూరి తారక రామారావు



**జయభేరి, చింతపల్లి :**

తెలుగుజాతికి చెరగని ముద్ర వేసుకున్నది స్వర్గీయ నందమూరి తారక రామారావుని తెలుగుదేశం పార్టీ నాయకులు జూలూరి శ్రీధర్ అన్నారు. చింతపల్లి మండలం తీదేడు గ్రామంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు 30 వ వర్ధంతి సందర్భంగా ఘనంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగు జాతి ఆత్మగౌరవానికి ప్రతీక నందమూరి తారక రామారావుని కొనియాడారు. అనంతరం మహనీయుడి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించి పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, యన్.టి.ఆర్ అభిమానులు దాసరి మల్లయ్య, వీరమల్ల సత్తయ్య, సిమర్ల రాములు, బొడ్డు చెన్నయ్య, మర్రు జనార్ధన్ రావు, మర్రు శ్రీనివాస రావు, వలమోని వెంకటయ్య, మొరుపోజు రాజు, మునగాల అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ పథకం దేశానికి ఆదర్శం

- ప్రతి గడప గడపకు మిషన్ భగీరథ నీరు



**జయభేరి, చింతపల్లి :**

ప్రతి ఇంటికి మిషన్ భగీరథ ద్వారా తాగు నీరు అందిస్తున్నట్లు చింతపల్లి మండలం తీదేడు గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి అన్నారు. చింతపల్లి మండలం తీదేడు గ్రామంలో మిషన్ భగీరథ పైపు లైన్ లీకేజీల మరమత్తులు చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... ప్రతి ఇంటికి మిషన్ భగీరథ ద్వారా సురక్షిత తాగు నీరు అందించనున్నట్లు తెలిపారు. ప్రజల కలను సాకారం చేసేందుకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మిషన్ భగీరథ పథకం తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇడబోయిన వెంకటయ్య యాదవ్, మాజీ ఉప సర్పంచ్ ధరణిపతి రమణారావు, వార్డు సభ్యులు బొడ్డు పార్వతమ్మ, మాదగోని కృష్ణ గౌడ్, గంటెల అలివేలు, దాసరి కళమ్మ ముత్తయ్య, రెడ్డి పద్మ పరమేష్, మర్ల యాదగిరి యాదవ్ (యన్.టి.ఆర్) సిమర్ల పర్వతాలు యాదవ్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ

**జయభేరి, కాప్రా :**

కుషాయిగూడ రెడ్డి సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రెడ్డి సంఘం సామాజిక సేవల్లో ముందుండి పని చేస్తున్నందుకు అభినందనలు తెలిపారు. సంఘం చేపడుతున్న కార్యక్రమాలు యువతకు ప్రేరణగా నిలుస్తాయని అన్నారు. కుషాయిగూడ ప్రాంత అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కుషాయిగూడ రెడ్డి సంఘం అధ్యక్షుడు నాగిల్ల బాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాఘవ రెడ్డి ,శ్రీకాంత్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు, BRS పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## యాదగిరిగుట్టలో బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగురవేయాలి

జయభేరి, యాదగిరిగుట్ట, జనవరి 18:

యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగురవేయాలని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతా,బీఆర్ఎస్ రాష్ట్ర రైతు విభాగం ప్రధాన కార్యదర్శి గొంగిడి మహేందర్రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం యాదగిరిగుట్ట పట్టణంలో నిర్వహించిన బీఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాలు,పట్టణాలు అభివృద్ధికి నోచుకోవడం లేదన్నారు. యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో బీఆర్ఎస్ హయాంలోనే అభివృద్ధి జరిగిందని,కాంగ్రెస్ రెండున్నరేళ్లలో చేసిన అభివృద్ధి శూన్యమని విమర్శించారు. మున్సిపాలిటీలో నెలకొన్న ప్రధాన సమస్యలనే ఎజెండాగా ప్రజల ముందుకు తీసుకెళ్లాలని నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. 12 వార్డుల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకునేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య,బిఆర్ఎస్ పార్టీ పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి,మాజీ కౌన్సిలర్లు దండబోయిన అనిల్,బూడిద సురేందర్,ఆవుల మమతసాయి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మిట్ట వెంకటయ్య, కోల వెంకటేష్,పేరబోయిన సత్యనారాయణ, ముక్కెర్ల అండాలు, ఆరె శ్రీధర్, దేవపూజ అశోక్, అంకం నర్సింహ, చిత్తర్ల బాలయ్య,గడ్డం చంద్రం, సతీష్, వీరేశం, సతీష్ భట్ , మాటూరి బాలయ్య, దావుద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ కు భారత రత్న ఇవ్వాలి:రేగు బాల నర్సయ్య



జయభేరి, యాదగిరిగుట్ట, జనవరి18:

స్వర్గీయ నందమూరి తారకరామారావుకు భారతరత్న అవార్డు ప్రకటించాలని టీడీపీ ఆలేరు నియోజకవర్గ ఇంచార్జి రేగు బాలనర్సయ్య కోరారు. ఎన్టీఆర్ 30వ వర్ధంతిని పురస్కరించుకొని యాదగిరిగుట్ట పట్టణంతో పాటు మండలంలోని పలు గ్రామాలలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచానికి సంక్షేమాన్ని పరిచయం చేసిన మొట్టమొదటి వ్యక్తి తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచ పటంలో నిలిపిన గొప్ప మహా నీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చాటాలని కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మండల పార్టీ అధ్యక్షుడు మచ్చ నరసింహ గౌడ్, ప్రధాన కార్యదర్శి కల్లెం బాబురావు గౌడ్, పట్టణ శాఖ అధ్యక్షులు చిత్తర్ల శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ముక్కెర్ల శ్రీశైలం యాదవ్, టిడిపి నేతలు బిక్షపతి, కృష్ణ, శేషగిరి రావు, యాదగిరి, కోల వెంకటేష్, కిష్టయ్య, రాజాసింగ్, భూపతి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ కు ఘన నివాళి అర్పించిన టీడీపీ శ్రేణులు



జయభేరి, పరవాడ:

తెలుగువారి ఆత్మ గౌరవానికి ప్రతీక, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా పరవాడ గ్రామంలో సంతబయలు వద్ద నందమూరి తారక రామారావు విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పరవాడ గ్రామ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు వర్రి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు పోతల మాధవరావు, తెదేపా సీనియర్ నాయకులు పైలా సన్యాసిరావు మాస్టర్, పైల బుజ్జి, పైల చిన అక్కున్నాయుడు, పైల కృష్ణ,పోతల గోపి, బండారు రవి, పైల నర్సింగ్,గనపర్తి ఈశ్వరరావు,పైలా సత్యనారాయణ, రామారావు, గణేష్,చీపురుపల్లి కృష్ణ, కొమ్మనపల్లి శ్రీను, రమణ & తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుకి ఘనస్వాగతం



జయభేరి, పరవాడ:

తెదేపా సీనియర్ నేత,మాజీ మంత్రి,మాడుగుల శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి అల్లుడు కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడుకు పరవాడ మండలం వెన్నెల పాలెంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు,ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు.సంక్రాంతి సందర్భంగా తన మామ ఎమ్మెల్యే బండారు ఇంటికి సతీసమేతంగా విచ్చేసిన రామ్మోహన్ నాయుడుకు ఈ మేరకు ఘనమైన స్వాగతం లభించింది.రామ్మోహన్ నాయుడు రాకతో బండారు నివాసం నాయకులు కార్యకర్తలతో సందడిగా మారింది.కాగా తెదేపా యువ నాయకుడు లోకిరెడ్డి అభి నాయుడు తన ఇద్దరు పిల్లలతో ప్రత్యేకంగా కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడును మర్యాదపూర్వకంగా కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక తెదేపా నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ పై బీజేపి జెండా ఎగురాలే

- డా. ఖాళీ ప్రసాద్ రావు, బీజేపి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే
- బీజేపీ విజయానికి అందరు ఏకతాటిపై నిలవాలి
- పరకాల అంటేనే బీజేపి గుర్తుకు రావాలె

జయభేరి, పరకాల, జనవరి 17:



పరకాల మున్సిపాలిటీలో బీజేపీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా కార్యకర్తలు,నాయకులంతా ఏకతాటిపై నిలబడి పనిచేయాలని బీజేపీ కాంటెస్టెంట్ ఎమ్మెల్యే, రాష్ట్ర నాయకులు డాక్టర్ కాళీ ప్రసాద్ రావు పిలుపునిచ్చారు.

ఆదివారం పరకాల పట్టణ బీజేపీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ అధ్యక్షతన నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.పరకాల పట్టణంలో బీజేపీకి పూర్వం నుంచే బలమైన ప్రాబల్యం ఉందని, “పరకాల అంటేనే బీజేపీ” అనే స్థాయిలో పార్టీకి గుర్తింపు ఉందని అన్నారు.

రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించి చైర్మన్ పదవిని కైవసం చేసుకోవాలని ఆకాంక్షించారు.ఎప్పటినుంచో ఎదురుచూస్తున్న మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రతి కార్యకర్త తానే అభ్యర్థినన్న భావనతో పనిచేయాలని సూచించారు. బీజేపీ అభ్యర్థి గెలిస్తే అది ఒక్కరి విజయం కాదని, కార్యకర్తలందరి విజయమేనని పేర్కొన్నారు.

పార్టీ బలోపేతానికి ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ ప్రజల్లో బీజేపీ విధానాలను తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కాచం గురు ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ పి జయంత్ లాల్, పరకాల పట్టణ ప్రధాన కార్యదర్శి సంఘ పురుషోత్తం, మాజీ ప్రజా ప్రతినిధులు చందుపట్ల రాజేందర్ రెడ్డి, కొలనుపాక భద్రయ్య, బెజ్జంకి పూర్ణచారి, సిరంగి సతీష్ కుమార్, మార్త రాజభద్రయ్య, ధర్నా నారాయణ దాసు, బండి రవి, దగ్గు విజేందర్ రావు, ఎర్ర రామన్న, పాలకుర్తి తిరుపతి, బాసాని సోమరాజు, మేకల రాజవీరు, మిడిదొడ్డి నరేష్, ఆకుల రాంబాబు, దంచనాల కిరణ్, వేముల సదారాణి, వెలిశెట్టి శారద, కానుగుల గోపీనాథ్, మెంతుల సురేష్, పాలకుర్తి ప్రతాప్, పైండ్ల రంజిత్, గాజుల రంజిత్, బూత్ అధ్యక్షులు మరాఠీ నర్సింగ్, ఆకుల శ్రీధర్, ముత్యాల దేవేందర్, దాసరి వెంకన్న, తడక విక్రం, వెనిశెట్టి రాజేష్, ఉడుత చిరంజీవి, దామ సతీష్, వెల్దండి హేమంత్, సారంగ నరేష్, సంగా నరేష్, పల్లెబోయిన భద్రయ్య, సాదా మధుకర్, కృపెందర్ రెడ్డి, మేకల ప్రవీణ్, బీరం రాజిరెడ్డి, వేముల అశోక్, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## 20వ వార్డు కౌన్సిలర్ బరిలో బీసీ యువనేత శ్రీధర్ వర్మ సై

- ప్రజల ఆశీర్వాదమే నా బలం... గెలుపుతో సేవ చేసి రుణం తీర్చుకుంటా

జయభేరి, షాద్ నగర్, జనవరి 18 :

షాద్‌నగర్ మున్సిపాలిటీలో రానున్న ఎన్నికల నేపథ్యంలో 20వ వార్డు కౌన్సిలర్‌గా బరిలోకి దిగుతున్నట్లు బీసీ యువనేత శ్రీధర్ వర్మ స్పష్టం చేశారు. ప్రజల ఆశీర్వాదాలే తన రాజకీయ ప్రయాణానికి బలమని, గెలుపొందితే సేవతోనే ప్రజలకు రుణం తీర్చుకుంటానని ఆయన భావోద్వేగంగా ప్రకటించారు.నిస్వార్థ సామాజిక సేవలతో ఇప్పటికే ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించుకున్న శ్రీధర్ వర్మ, మనసున్న మహారాజుగా పేరు తెచ్చుకున్నారు. పదవి లేకున్నా ప్రజల సమస్యలపై ముందుండి పోరాడిన వ్యక్తిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది.

### సేవే లక్ష్యం... రాజకీయమే సాధనం

సామాజిక స్పృహతో అనేక సమస్యల పరిష్కారానికి కృషి చేసిన శ్రీధర్ వర్మ, బీసీల చైతన్యం కోసం ఎన్నో సమావేశాలు, చర్చలు నిర్వహించారు.వెనుకబడిన వర్గాల్లో అవగాహన పెంచి, హక్కుల సాధనకు బాటలు వేసిన యువనాయకుడిగా గుర్తింపు పొందారు. విద్య, పరిజ్ఞానాన్ని ఆయుధంగా చేసుకుని సమాజంలోని సమస్యలకు మార్గదర్శకుడిగా నిలిచిన ఆయన, చేసిన సేవలకు గాను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా సమాజ కార్యకర్త అవార్డు ను కూడా అందుకున్నారు. కరోనా సమయంలో 400కు పైగా పేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. నిరుపేద ఆడబిడ్డల వివాహాలకు తనవంతు సహాయ సహకారం అందిస్తూ... సేవ అంటే మాటలు కాదని, కార్యరూపమేనని నిరూపించారు.శ్రీధర్ వర్మ కుటుంబానికి సామాజిక సేవల నేపథ్యం ఉంది.ఆయన తల్లిదండ్రులు కూడా ఎన్నో సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నారు. గతంలో ఆయన తల్లి వార్డు కౌన్సిలర్‌గా పోటీ చేసి కేవలం తొమ్మిది ఓట్ల తేడాతో ఓటమిపాలయ్యారని గుర్తు చేస్తూ, ఈసారి ప్రజలు ఒక అవకాశం ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఒక్కసారి అవకాశం ఇవ్వండి.అభివృద్ధి చేసి చూపిస్తా...పదవి కోసం కాదు. ప్రజల కోసం బరిలోకి దిగుతున్నానని అన్నారు.

## జాడ తెలియలేదు



జయభేరి, మేడిపల్లి :

ఫిర్యాదిదారుడు గుజర్ లలిత్ సింగ్ (26), తండ్రి లేటు బ్రహ్మేంద్ర సింగ్, వృత్తి మార్కెటింగ్ చిరునామా అనంతపురం, ఆంధ్ర ప్రదేశ్, తెలియజేసినది ఏమనగా తన అన్న గుజర్ పవన్ సింగ్ (27) గత ఐదు సంవత్సరాల నుండి మతిస్థిమితం సరిగా లేదు. తేదీ 13.01.2026 నాడు చికిత్స నిమిత్తము పవన్ సింగ్ ను హైదరాబాదులోని లూసిడ్ మెడికల్ డయాగ్నస్టిక్స్ ప్రైవేట్ లిమిటెడ్, బంజారాహిల్స్ లో చూయించి అదే రోజు సాయంత్రం 17:00 గంటలకు తన బంధువైనటువంటి చిన్నం లక్ష్మీనారాయణ రెడ్డి R/o సాయి మారుతి నగర్, బొడుప్పల్ కు తీసుకువచ్చినారు, మరిసటి రోజు అనగా తేదీ. 14.01.2026 ఉదయం 11 గంటలకు పవన్ సింగ్ ఇంట్లో ఎవరికీ చెప్పకుండా ఎటో వెళ్లిపోయాడు, తన గురించి ఎంత వెతికినా జాడ తెలియలేదు. ఈ విషయంను మేడిపల్లి పోలీసు వారికి తెలియజేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఇబ్రహీంపూర్ పరిసర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

జయభేరి, తుర్కపల్లి, జనవరి 18 :




తుర్కపల్లి మండలం ఇబ్రహీంపూర్ గ్రామ పరిసర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డీఎఫ్ఓ సుధాకర్ రెడ్డి కోరారు. ఆదివారం తుర్కపల్లి మండలం ఇబ్రహీంపూర్ గ్రామ ఫారెస్ట్ ప్రాంతంలో పులి సంచారం చేసి గ్రామానికి చెందిన రైతు మాటూరి కృష్ణ బావి వద్ద ఒక లేగ దూడను చంపి, మరొక చిన్న లేగ దూడను పులి అపహరించుకు పోయిందని తెలియడంతో ఆయన సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. పులి సంచరించినట్లు నిర్ధారించినట్లు తెలిపారు. 24 గంటలు వరకు తమ సిబ్బంది చుట్టుపక్కల ఫారెస్ట్ లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చుట్టుపక్కల గ్రామస్తులు అందరూ అప్రమత్తంగా ఉండాలని, తమ వ్యవసాయ బావుల వద్ద ఉన్న పశువులను ,మేకలను తమ ఇంటి వద్దకు తీసుకొని వెళ్లి కట్టేసుకోవాలని అన్నారు. ఒంటరిగా బావుల వద్దకు వెళ్లవద్దని, గుంపులుగా వెళ్లాలని అన్నారు. బావుల వద్ద వ్యవసాయ పొలాలకు కరెంటు షార్ట్ లు పెట్టవద్దని ఈవిధంగా పెట్టినచో కరెంటు షార్క్కు పులి చనిపోవడం జరుగుతుందని అది చనిపోతే అట్టి రైతులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. టైగర్ను రక్షించే బాధ్యత అధికారులతో పాటు ప్రజల పైన కూడా ఉందని అన్నారు. చుట్టుపక్కల ప్రాంత ప్రజలు రాత్రి సమయాల్లో ఒంటరిగా బావుల వద్దకు, పరిసర ప్రాంతాలకు వెళ్ళవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో రేంజ్ ఆఫీసర్ రమేష్ నాయక్, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ జావిద్ హుస్సేన్, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ శాలిని, శేఖర్ రెడ్డి, పార్వతి, ఎల్లేశం ,ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు నర్మదా, శ్రీనివాస్, మల్లేశం, లిఖిత, పురుషోత్తం పాల్గొన్నారు

# పరవాడ మండలంలో ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు

జయభేరి, పరవాడ:




ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రైతులు, పశు పోషకుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని అత్యంత కీలకమైన నిర్ణయం తీసుకుంది అందులో భాగంగా జనవరి 19 నుంచి 31 వరకు ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను నిర్వహించాలని నిర్ణయించింది.పశువులకు ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించడంతో పాటు వాటి అకాల మరణంతో జరిగే ఆర్థిక నష్టాన్ని నివారిం చేందుకు పశుబీమా పథకాన్ని ఒకేసారి అమలు చేసేందుకు చర్యలు చేపట్టింది. ఈ మేరకు 19వ తేదీ నుంచి 31 వరకు రాష్ట్ర వ్యాప్తంగా పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించి తద్వారా పశువులకు ఉచిత వైద్యసేవలు అందించనున్నారు.పశువులకు అనగా లేగదూడలకు, గొర్రెలు,మేకలకు నట్టల నివారణ మందులు ఇవ్వడంతో పాటు 13 రోజులు పశువులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తారు. అలాగే జ్వరము, జీర్ణ సమ స్యలు, గాయాలు వంటి వాటికి ఈ శిబిరాలలో చికిత్సలు చేస్తారు. పరాన్నజీవుల నియంత్రణకు డివార్మింగ్, అంటువ్యాధుల నుంచి రక్షణకు వ్యాక్సినేషన్,ఎదకు రాని పశువులకు గర్భకోశ వ్యాధుల చికిత్సలు,గర్భ ధారణ, పాల ఉత్పత్తి, పోషణపై వైద్యుల సలహాలు, పశువుల సంరక్షణ, పోషకాహారంపై అవగాహన కల్పించనున్నారు. తద్వారా పశువుల ఆరోగ్యం మెరుగుపడి పాల దిగుబడి, ఎదుగుదల ఉత్పాదకత పెరగనున్నాయి. పశు ఆరోగ్య శిబిరాల ద్వారా పశుబీమా పథకంపై రైతులకు అవగాహన కల్పించనున్నామని డాక్టర్ రామకృష్ణ కీర్తి పేర్కొన్నారు.ఆవులు, గేదెలు, గొర్రెలు, మేకలు,పందులకు పశు బీమా వర్తిస్తుంది. వాటి అకాల మరణం వలన పోషకులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆ నష్టాన్ని భర్తీ చేయడానికి ఈ పశుబీమా పథకాన్ని ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చింది అని తెలిపారు.ఈ పథకం కింద బీమా ప్రీమియంపై 85 శాతం ప్రభుత్వం రాయితీ ఇచ్చింది. రైతులు కేవలం 15 శాతం చెల్లిస్తే సరిపోతుంది. పశువు మరణించిన వెంటనే అవసరమైన ధ్రువీకరణ పూర్తయిన తరువాత బీమా పరిహారం నేరుగా రైతు బ్యాంకు ఖాతాలోకి జమ అవుతుంది. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పశు ఆరోగ్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పరవాడ పశుసంవర్ధకశాఖ సబ్ డివిజనల్ అసిస్టెంట్ డైరక్టర్ డాక్టర్ రామకృష్ణ కీర్తి కోరారు. ఉచిత వైద్య పరీక్షలతో పాటు అదే సమయంలో పశు బీమా పథకంలో నమోదు చేసుకోవచ్చన్నారు. ఒక రైతుకు గరిష్టంగా 10 ఆవులు లేదా గేదెలు, 100 గొర్రెలు లేదా మేకలు, 50 పందులకు బీమా పొందడానికి రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించింది అని వారు తెలిపారు.ఈ పశు ఆరోగ్య శిబిరాలను పశుపోషకులు సద్వినియోగపరుచుకోవాలని డా.కీర్తి తెలిపారు.

## ముగిసిన సీఎంఆర్ ట్రోఫీ క్రికెట్ పోటీలు

- హోరా హోరీగా సీఎంఆర్ క్రికెట్ పోటీలు
- విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన ఎమ్మెల్యే మల్లారెడ్డి

జయభేరి, శామీర్ పేట్ :



మేడ్చల్ జిల్లా అలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించిన సీఎంఆర్ ట్రోఫీ క్రికెట్ పోటీలు అట్టహాసంగా ముగిశాయి. 3 రోజుల పాటు నిర్వహించిన ఈ పోటీల ముగింపు కార్యక్రమానికి మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఇక ఈ పోటీలో మూడుచింతల పల్లి మున్సిపాలిటీలోని లింగాపూర్ తండా జట్టు విజయం సాధించగా, అనంతారం జట్టు రన్నర్ గా నిలిచింది. ఇక విజయం సాధించిన జట్టుకు కప్ తో పాటు 25 వేల నగదు, మరియు రన్నర్ జట్టుకు కప్ మరియు 15 వేల రూపాయలు అందచేశారు. అదేవిధంగా మరో ఫైనల్ మ్యాచ్ లో లాల్ గడి మలక్ పేట్ జట్టు విజయం సాధించగా, ఆలియాబాద్ జట్టు రన్నర్ గా నిలిచింది. ఇరు జట్లకు గాను, 25 వేలు, 15 వేల నగదు చొప్పున ఎమ్మెల్యే మల్లారెడ్డి అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సహజమేనని ఆయన అన్నారు. 3 రోజుల పాటు ఈ క్రీడలు విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను ఎమ్మెల్యే అభినందించారు. రాబోవు రోజుల్లో కూడా ఇలాంటి పోటీలు నిర్వహించాలని ఆయన సూచించారు, ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు భద్ర రెడ్డి, మద్దుల శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు చీదు శ్రీనివాస్ రెడ్డి, గుర్క కుమార్ యాదవ్, జాం రవి, మాజీ ఎంపీటీసీ లు సగ్గు శ్రీనివాస్ యాదవ్, నాగరాజు,వంగ వెంకట్ రెడ్డి,మురళి చారీ, ఆకుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మరోసారి గులాబీ జెండా ఎగరడం ఖాయం

- రెండు సంవత్సరాలుగా ఒక్క రూపాయి కూడా పట్టణాలకు ఇవ్వని ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీనే
- రాష్ట్రంలోనే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేపట్టిన మొదటి మున్సిపాలిటి దేవరకొండ
- బిఆర్ఎస్ పార్టీ హయాంలో దేవరకొండ పట్టణం అబివృద్ధి
- మిషన్ భగీరథ ద్వారా దేవరకొండ పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ హయాంలో మంచి నీటి సమస్య శాశ్వత పరిష్కారం
- 6 కోట్లతో దేవరకొండ పట్టణంలో విద్యుత్ సమస్య పరిష్కారం



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ ఖిల్లాపై మరోసారి గులాబీ జెండా ఎగరడం ఖాయం అని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. ఆదివారం దేవరకొండ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన దేవరకొండ మున్సిపాలిటీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి గట్టిగా బుద్ధి చెబుతారని ఆయన తెలిపారు. పట్టణ ప్రాంతాల ప్రజలు కాంగ్రెస్ పార్టీపై తీవ్రమైన ఆగ్రహంతో ఉన్నారని, రెండు సంవత్సరాలుగా ఒక్క రూపాయి కూడా ఏ పట్టణానికి చెల్లించని ఏకైక ప్రభుత్వంగా కాంగ్రెస్ చరిత్రలో నిలిచిపోతుందని ఆయన అన్నారు.కాంగ్రెస్ రెండు సంవత్సరాల పాలనలో పట్టణాల్లో పరిపాలన పూర్తిగా పడకేసిందని, పారిశుద్ధ్యం నుంచి ప్రతి అంశంలో పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.గత ప్రభుత్వం కేటాయించిన అభివృద్ధి కార్యక్రమాలకు మరోసారి శిలాఫలకాలు వేయడం తప్పించి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన పని ఒక్కటి కూడా లేదన్నారు.ఒకవైపు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను సంక్షోభంలోకి నెడుతూ మరోవైపు పట్టణాలను పడుకోబెట్టి ఏ ముఖం పెట్టుకొని కాంగ్రెస్ ఓట్లు అడుగుతుందన్నారు అని ఆయన అడిగారు. ఈ రెండు సంవత్సరాల్లో ఆయా పట్టణాలకు చేసిన అభివృద్ధి, ఇచ్చిన నిధులు వివరించి ఓట్లు అడగాలని కాంగ్రెస్ నేతలకు ఆయన సవాల్ చేశారు.పంచాయతీరాజ్ ఎన్నికల్లో అధికార పార్టీ అరాచకాలను తట్టుకొని మంచి ఫలితాలు సాధించామని, అదే స్పూర్తితో మున్సిపల్ ఎన్నికల్లో మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు.కలిసికట్టుగా పోరాడి ఎన్నికల్లో మంచి విజయం నమోదు చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోనే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేపట్టిన మొదటి మున్సిపాలిటి దేవరకొండ అని ఆయన గుర్తు చేశారు. బిఆర్ఎస్ పార్టీ హయాంలో దేవరకొండ పట్టణం అబివృద్ధి కావడం జరిగింది అని ఆయన తెలిపారు. మిషన్ భగీరథ ద్వారా దేవరకొండ పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ హయాంలో మంచి నీటి సమస్య శాశ్వత పరిష్కారం కావడం జరిగింది అని ఆయన తెలిపారు.6కోట్లతో దేవరకొండ పట్టణంలో విద్యుత్ సమస్య పరిష్కారం చేయడం జరిగింది అని ఆయన గుర్తు చేశారు.ఈ సమావేశంలో పార్టీ నాయకులు కేతావత్ బిల్యా నాయక్, నేనావత్ కిషన్ నాయక్, వడత్య రమేష్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు TVN రెడ్డి, పల్లా ప్రవీణ్ రెడ్డి, గాజుల ఆంజనేయులు, చింతపల్లి సుభాష్, బొడ్డు గోపాల్, నీల రవికుమార్, విరమోని అంజి గౌడ్, సంకు కొండల్ రెడ్డి,బొడ్డుపల్లి కృష్ణ, పొట్ట మధు, వాజిద్ పాషా, రమావత్ తులిసిరం, జనీబాబ, మకాం చంద్రమౌళి, ఇలియాస్ పటేల్, పగడిమర్రి నాగరాజు, జమీర్ బాబా, ఆఫ్రోజ్, బాబా, చిత్రం యేసోబ్, సత్తార్, పల్లా లోహిత్ రెడ్డి,నజీర్, పొట్ట మురళి, మడం రాములు, లెండల లక్ష్మీకాంత్, జానీ, సతీష్, అంజి, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



## ఆసిఫాబాద్ క్రికెట్ కప్ సీజన్ 2 ముగింపు వేడుకల్లో పాల్గొన్న ఆసిఫాబాద్ ఎమ్మెల్యే

**జయభేరి, ఆసిఫాబాద్ :**

ఆసిఫాబాద్ పట్టణ కేంద్రంలో నిర్వహించిన "ఆసిఫాబాద్ క్రికెట్ కప్ సీజన్ 2" ముగింపు వేడుకలకు ఎమ్మెల్యే శ్రీమతి కోవ లక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై, ఫైనల్ మ్యాచ్‌లో గెలుపొందిన విన్నర్ జట్టుకు మరియు రన్నర్ జట్టుకు ట్రోఫీలతో పాటు నగదు బహుమతులను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ.. యువత క్రీడల్లో రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని, ఇలాంటి టోర్నమెంట్లు క్రీడాకారుల్లోని ప్రతిభను వెలికితీస్తాయని పేర్కొంటూ, కార్యక్రమాన్ని విజయవంతం చేసిన క్రికెట్ కమిటీ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ అలీ బిన్ అహ్మద్, టౌన్ ప్రెసిడెంట్ అహ్మద్, BRS నాయకురాలు మర్సకోల సరస్వతి, నాయకులు చిలువేరు వెంకన్న, నిస్సార్ భాయ్, ఇస్లాం భాయ్,దూడల అశోక్, పొన్నాల నారాయణ,జావీద్ భాయ్, అహ్మద్ భాయ్, సల్మాన్ ఖాన్, md.తాజ్, ch.రవి, సాజిద్, అన్సార్, హనుమండ్ల జగదీశ్, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం

- సంక్షేమ పథకాలే కాంగ్రెస్ ను గెలిపిస్తాయి
- ఈ ప్రాంతాన్ని దోచుకున్న దొంగలకు బుద్ధి చెప్పాలి
- అన్ని వార్డ్ లను కైవసం చేసుకునేలా కార్యకర్తలు కష్టపడాలి



**జయభేరి, మేడ్చల్ :**

రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళి మేడ్చల్ నియోజకవర్గంలోని మూడు మున్సిపాలిటీలను గెలిపించి ముఖ్యమంత్రికి కానుకగా ఇస్తామని మేడ్చల్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు, మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. ఆదివారం అలియాబాద్ మున్సిపాలిటీలోని శుభం గార్డెన్ లో మూడుచింతలపల్లి, అలియాబాద్, ఎల్లంపేట్ మున్సిపాలిటీలకు సంబంధించిన కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం అలియాబాద్ అధ్యక్షుడు తునికి రమేశ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి టీపీసీసీ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ పాల్గొన్న సమావేశంలో వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఈ రెండు సంవత్సరాల కాలంలో అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత మన ప్రజా ప్రభుత్వానికి దక్కిందని అన్నారు. ఎన్నికలలో ఇచ్చినట్టుగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ముఖ్యమంత్రి సహాయనిధి, గృహజ్యోతిపథకం, కళ్యాణ లక్ష్మీ, షాధిముబారాక్, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ లాంటి సంక్షేమ పథకాలే కాకుండా మున్సిపాలిటీలలో కోట్ల రూపాయల వ్యయంతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఘనత మన ప్రభుత్వానికే దక్కిందని అన్నారు.

**దోపిడీ దారులను తరిమి కొట్టాలి...**

ఇక్కడి ప్రజల ఓట్లతో గద్దెనెక్కి ఏనాడూ ప్రజా సంక్షేమాన్ని పట్టించుకోకుండా ఈ ప్రాంతాన్ని పూర్తిగా దోచుకున్న దోపిడీ దొంగల భరతం పట్టాలని వజ్రేష్ యాదవ్ పిలుపునిచ్చారు. ధనస్వామ్యంతో ఓటర్లను మభ్యపెట్టేందుకు పగటి వేషం వేసుకుని కొందరు ప్రజల్లోకి వచ్చేందుకు సిద్ధం అయ్యారని అలాంటి పగటి వేషాల వారిని తరిమికొట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు.మూడు మున్సిపాలిటీల్లో ఉన్న మెజారిటీ వార్డ్ లను కైవసం చేసుకుని చైర్మన్, వైస్ చైర్మన్ పీఠాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీధర్ బాబులకు కనుక ఇస్తామని చెప్పారు. ఇప్పటి నుండే వార్డ్ అభ్యర్థులుగా పోటి చేసే వారి వివరాలను సేకరించి గెలుపు గుర్రాలకు పార్టీ అభ్యర్థులుగా పోటీ చేసే అవకాశాలు ఇస్తామని ఇందులో ఎవరికి టికెట్ వచ్చిన పార్టీ నాయకులు అందరూ సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంకో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పీసరి మహిపాల్ రెడ్డి, రాష్ట్ర హజ్ కమిటీ మెంబర్ ముజీబుద్దిన్, మేడ్చల్ జిల్లా మార్కెట్ కమిటీ చైర్మెన్ నర్సింహా యాదవ్, మేడ్చల్ జిల్లా RTO మెంబెర్ జైపాల్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు గోన మహేందర్ రెడ్డి, ఎల్లంపేట్ మున్సిపల్ అధ్యక్షుడు విఘ్నేశ్వర రెడ్డి, మూడు చింతపల్లి అధ్యక్షుడు దోసకాయల వెంకటేష్, మూడు చింతలపల్లి, అలియాబాద్, ఎల్లం పేట్ మున్సిపాలిటీ మాజీ ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఆత్మీయ సమ్మేళనం

**జయభేరి, మేడిపల్లి :**

బోడుప్పల్ డివిజన్ చెంగిచెర్ల కనకదుర్గ నగర్, అణుశక్తి నగర్ కాలబాగ్ లింగంపల్లి, సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో వివిధ జిల్లాల నుండి వచ్చిన మున్సిపల్ వార్డు అధికారుల 'ఆత్మీయ సమ్మేళనం' నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం సార్ ముఖ్య అతిథిగా హాజరై క్షేత్రస్థాయిలో పనిచేసే వాడు అధికారులకు నేరుగా ప్రజలతో సంబంధాలు కలిగి ఉండి సేవ చేసే అవకాశం ఉంటుందని విధి నిర్వహణలో నిబద్ధతతో పని చేస్తూ ఉద్యోగ జీవితంలో పురోగతి సాధించాలని మార్గదర్శనం చేశారు. అనంతరం రాష్ట్రవ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీల నుండి వచ్చిన వార్డ్ ఆఫీసర్స్ ఏర్పాటు చేసుకున్న సమావేశంలో వార్డ్ ఆఫీసర్లు రాష్ట్రస్థాయి 'ఎడ్ హాక్ కమిటీ'ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ కన్వీనర్ గా ముత్యాల క్రాంతి కుమార్, కోకన్వీనర్ గా MS స్వామి, సభ్యులుగా చంద్ర కిరణ్ రెడ్డి, ప్రణయ్, శృతి, రమా, శ్రీనివాసరెడ్డి, చరణ్, శ్రీనివాసులు, నరేష్, సురేష్, శ్రీకాంత్, రామకృష్ణారెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా హెడ్హాక్ కమిటీ మాట్లాడుతూ.. వార్డ్ ఆఫీసర్స్ కి ఇస్తున్న పే స్కేల్ ను సవరించి జూనియర్ అసిస్టెంట్ పే స్కేలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేయడం జరిగింది.



## ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించిన మధుయాష్కి గౌడ్



**జయభేరి, ఎల్బీనగర్ :**

తెలుగు ప్రజల అభిమాన నాయకుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు గారి వర్ధంతిని పురస్కరించుకొని హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నేలపాటి రామారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ వనస్థలిపురం పనామా గోదాముల చౌరస్తాలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎన్టీఆర్ సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా స్థానికంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్, డివిజన్ అధ్యక్షులు మకుటం సదాశివుడు, శ్రీపాల్ రెడ్డి, వేణుగోపాల్ యాదవ్, చెన్నగోని రవీందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్, బుడ్డ సత్యనారాయణ, కర్మన్ఘాట్ హనుమాన్ దేవాలయం ధర్మకర్తలు కంచర్ల కవిత, ఎల్బీనగర్ హనుమాన్ దేవాలయ కమిటీ ధర్మకర్తలు భవాని శంకర్, సాయికుమార్, నాయకులు దేరంగుల కృష్ణ, ఎస్టీ సెల్ ఎల్. బి నగర్ అధ్యక్షులు రమేష్ నాయక్, గణేష్ రెడ్డి, విద్యా రెడ్డి, వినయ్ పటేల్, శ్రీనాథ్, శాలిని, చిరంజీవి, మోకిల్ల వెంకట్ రెడ్డి, బాబా యాదవ్, కోలను సుధాకర్ గౌడ్, కొప్పుల వెంకటరెడ్డి, గోపాల్ రెడ్డి, పోచబోయిన సురేష్, చంద్రకాంత్ గౌడ్, బాలు యాదవ్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ శతాబ్ది ఉత్సవాల బహిరంగ సభకు తరలిన ఉప్పల్ నియోజకవర్గ కార్యకర్తలు




- ఉజ్వల పోరాట ఘట్టాలు... వెలకట్టలేని త్యాగాలతో పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన జెండా సీపీఐ

**జయభేరి, ఉప్పల్ :**

ఖమ్మంలో జరుగుతున్న సీపీఐ శతాబ్ది వందేళ్ళ భారీ బహిరంగ సభకు సీపీఐ ఉప్పల్ నియోజకవర్గ సమితి తరపున పెద్ద ఎత్తున నేతలు, కార్యకర్తలు తరలివెళ్లారు.సీపీఐ జిందాబాద్, ప్రజా పోరాటాలు వర్ధిల్లాలి అంటూ నినాదాలతో ప్రత్యేక బస్సుల్లో వెళ్లారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కల్లూరు ధర్మేంద్ర, సీపీఐ ఉప్పల్ మండల కార్యదర్శి టి. సత్య ప్రసాద్. మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా సీపీఐ అహర్నిశలు ప్రజల పక్షాన రాజీలేని పోరాటాలు చేస్తున్నదని, అధికార కాంక్ష లేకుండా నిత్యం ప్రజా ఉద్యమాలకు రూపకల్పన చేసి ప్రజలతో మమేకమై ఉన్న ఏకైక పార్టీ సీపీఐ అని అన్నారు. అందుకే 100 సంవత్సరాలుగా ఉజ్వల పోరాట ఘట్టాలు... వెలకట్టలేని త్యాగాలతో పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన జెండా సీపీఐ అని అన్నారు. కానీ ప్రస్తుత రాజకీయాలు సేవా గుణాన్ని మరిచారని, ధన దోపిడీ ధ్యేయంగా ముందుకు వెళ్తున్నారే తప్ప ప్రజా ఆకాంక్షలకు తగ్గట్టుగా పాలించడం లేదన్నారు. అందుకే 100ఏళ్ల ఉత్సాహంతో రానున్న రోజుల్లో సీపీఐ ఆధ్వర్యంలో ప్రస్తుత పరిస్థితులకు తగట్టుగా ప్రజా ఉద్యమాలను రూపొందిస్తామని వారు తెలిపారు. ఈ ఖమ్మంకు తరలిన వారిలో సీపీఐ మేడ్చల్ జిల్లా సమితి సభ్యులు నారా నర్సింహా, పి. రామ్ నారాయణ,లక్ష్మీ నారాయణ, పరమేశ్వర్, సీపీఐ ఉప్పల్ మండల సహాయ కార్యదర్శి ఎండీ. బషీర్, మండల కార్యవర్గ సభ్యులు మిరియాల సాయిలు, నర్సింహా రావు, రాఘవేంద్రరావు, రాజేందర్, జాన్, భిక్షపతి, నర్సింగరావు, స్వామి దాస్, కుమార్, శ్రీనివాస్, కృపాకర్, ఆదినారాయణ, రాజమల్లయ్య, శోభ, రజిని, శ్రీధర్ రెడ్డి,ఏఐఎస్ఎఫ్ నేతలు మహేష్, అజీమ్, సమీర్, కుమార్, ఏఐవైఎఫ్ నేతలు గిరిబాబు, శేఖర్, జహంగీర్, సతీష్, సాయినాథ్, టూరిజం కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సబ్బు రాజమౌళి లతో పాటు 80మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

## మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్ ల పంపిణీ



**జయభేరి, హుస్నాబాద్ :**

హుస్నాబాద్ మున్సిపాలిటీ పరిధిలో 57 మంది మైనార్టీ మహిళలకు కుట్టు మిషన్ లు పంపిణీ చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కె.హైమవతి, ఇతర ముఖ్య నేతలు అధికారులు. మైనారిటీ ల అభివృద్ధి ప్రజా పాలన ప్రభుత్వం కృషి చేస్తుంది. మైనార్టీ మహిళలకు అభివృద్ధికి కుట్టు మిషన్ తో పాటు ఉపాధి అవకాశాలు మెరుగుపర్చడానికి ప్రభుత్వం 50 వేల రూపాయల లోన్ అందిస్తుంది. కుట్టు మిషన్ లు మైనార్టీ మహిళలకు ఇస్తున్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మహిళలకు ప్లాన్ ఆఫ్ యాక్షన్ తయారవుతుంది. కుట్టు మిషన్ లకు అవసరమైన వారి అప్లికేషన్లు అధికారులు తీసుకోవాలి. సెట్విన్ శిక్షణ కేంద్రంలో శిక్షణ తీసుకోవాలి. ప్రభుత్వం నూతన రేషన్ కార్డులు పంపిణీ చేస్తుంది. సన్న బియ్యం పంపిణీ చేస్తుంది.

## నేరస్తులు తప్పక దొరుకుతారు

- దోచుకున్న బంగారం, వెండి, నగదు తిరిగి వస్తాయి
- చెంగిచెర్ల దొంగతన బాధితులకు అండగా ఏనుగు సుదర్శన్ రెడ్డి



**జయభేరి, మేడిపల్లి :**


బోడుప్పల్ డివిజన్ చెంగిచెర్ల కనకదుర్గ నగర్, అణుశక్తి నగర్ కాలనీల్లో ఇటీవల చోటుచేసుకున్న వరుస దొంగతనాల ఘటనలు స్థానికులను ఆందోళనకు గురి చేసిన నేపథ్యంలో ఘట్కేసర్ మాజీ ఎంపీపీ, మేడ్చల్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఏనుగు సుదర్శన్ రెడ్డి దొంగతనానికి గురైన కాలనీలను సందర్శించి బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా దొంగతన ఘటనలో బంగారం, వెండి, నగదు కోల్పోయిన బాధితులకు ధైర్యం చెబుతూ, ఇలాంటి పరిస్థితుల్లో భయపడాల్సిన అవసరం లేదని, పోలీసు శాఖ సమన్వయంతో త్వరలోనే దొంగలను పట్టుకుని దోచుకున్న ఆస్తిని తిరిగి బాధితులకు అందించేలా చర్యలు జరుగుతాయని భరోసా ఇచ్చారు. ప్రజల భద్రతే ప్రభుత్వాల ప్రధాన బాధ్యత అని పేర్కొన్న ఆయన, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీస్ పెట్రోలింగ్ మరింత బలోపేతం చేయాలని సంబంధిత అధికారులకు సూచనలు చేయనున్నట్లు తెలిపారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని, అవసరమైన సహకారం అందిస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో చెంగిచెర్ల బిజెపి ఉపాధ్యక్షుడు గండిపల్లి రాజు,బీజేవైఎం అధ్యక్షులు హరీష్ యాదవ్, ఫెడరేషన్ కోశాధికారి బజ్జూరి శ్రీనివాస్ గుప్తా, గండిపల్లి ఆశిష్ పాల్గొనడం జరిగింది.




## 'ది రాజా సాబ్' తర్వాత ప్రభాస్ స్పీడ్..

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ప్రస్తుతం కెరీర్‌లో బిజీ ఫేజ్‌లో ఉన్నారు. సంక్రాంతి కానుకగా జనవరి 9న విడుదలైన 'ది రాజా సాబ్' మిశ్రమ స్పందన పొందినప్పటికీ, అభిమానుల్లో మాత్రం ప్రత్యేక ఉత్సాహాన్ని నింపింది. చాలా కాలం తర్వాత స్క్రీన్‌పై కనిపించిన 'వింటేజ్ ప్రభాస్' లుక్, మాస్ హావభావాలు, ఎనర్జీ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. టాక్ ఎలా ఉన్నా, ప్రభాస్ స్టామినా ఇంకా తగ్గలేదని ఈ సినిమా మరోసారి రుజువు చేసిందని అభిమానులు అభిప్రాయపడుతున్నారు. 'ది రాజా సాబ్'తో థియేటర్లలో సందడి చేస్తూనే ప్రభాస్ భవిష్యత్ లైనప్ మరింత ఆసక్తికరంగా మారింది. ఇప్పటికే హను రాఘవపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'ఫౌజీ' షూటింగ్ శరవేగంగా సాగుతోంది. మరోవైపు సందీప్ రెడ్డి వంగా తెరకెక్కిస్తున్న మోస్ట్ అవైటెడ్ ప్రాజెక్ట్ 'స్పిరిట్' కూడా తాజాగా సెట్స్‌పైకి వెళ్లింది. ఒకే సమయంలో ఈ రెండు భారీ సినిమాలను హ్యాండిల్ చేస్తూనే ప్రభాస్, తన కెరీర్‌లో కీలకమైన సీక్వెల్ 'కల్కి 2'కి కూడా డేట్స్ కేటాయించడం విశేషంగా మారింది.వైజయంతీ మూవీస్ నిర్మాణంలో నాగ్ అశ్విన్ దర్శకత్వంలో రూపొందిన 'కల్కి 2898 AD' బ్లాక్‌బస్టర్ విజయం తర్వాత ఈ సీక్వెల్‌పై అంచనాలు భారీగా పెరిగాయి. తాజా సమాచారం ప్రకారం 'కల్కి 2' షూటింగ్ ఫిబ్రవరి నుంచి ప్రారంభం కానుండగా, ప్రభాస్ మాత్రం మార్చి తర్వాత సెట్స్‌లోకి అడుగుపెట్టే అవకాశం ఉందని సినీ వర్గాలు చెబుతున్నాయి. దీనికోసం ఇప్పటికే ప్రీప్రొడక్షన్ పనులు వేగంగా జరుగుతున్నాయని సమాచారం. మహాభారత ఇతివృత్తాన్ని సైన్స్ ఫిక్షన్‌తో మేళవించి రూపొందిస్తున్న ఈ యాక్షన్ డ్రామాలో ప్రభాస్ భైరవగా, కర్ణగా ద్విపాత్రాభినయం చేయనున్నాడు. పార్ట్ వన్ సమయంలోనే దర్శకుడు నాగ్ అశ్విన్ కొంతవరకు సెకండ్ పార్ట్‌కు సంబంధించిన సన్నివేశాలను ముందుగానే చిత్రీకరించారు. ఈసారి అయితే వీఎఫ్ఎక్స్ వర్క్ కీలకంగా మారనుండటంతో, ప్రభాస్‌కు సంబంధించిన సీన్స్‌ను ముందుగా పూర్తి చేసి సీజీ పనులను వేగవంతం చేయాలనే ఆలోచనలో చిత్రబృందం ఉన్నట్లు తెలుస్తోంది.సినిమాల ఫలితాలతో సంబంధం లేకుండా బ్యాక్ టు బ్యాక్ ప్రాజెక్ట్స్ చేస్తూ ముందుకెళ్తున్న ప్రభాస్ కమిట్‌మెంట్ మరోసారి ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారింది. 2024లో విడుదలైన 'కల్కి 2898 AD' వెయ్యి కోట్లకు పైగా వసూళ్లు సాధించి ప్రభాస్ కెరీర్‌లో రెండో వెయ్యి కోట్ల చిత్రంగా నిలవడం విశేషం. భారీ విజువల్స్, కొత్త తరహా కథనం, మైథాలజీ-ఫ్యూచరిజం కలయికతో ఈ సినిమా ప్రేక్షకులను ఆకట్టుకుంది. అదే విజయం 'కల్కి 2'పై అంచనాలను రెట్టింపు చేయగా, తాజా షూటింగ్ అప్‌డేట్స్‌తో ఫ్యాన్స్‌లో ఉత్సాహం మరింత పెరుగుతోంది.

## మొదలైన పుష్ప ది ర్యాంపేజ్ పనులు?



'పుష్ప' ఫ్రాంచైజీతో పానిండియా స్టార్‌గా అవతరించారు అగ్ర హీరో అల్లు అర్జున్. ప్రస్తుతం ఆయన అట్లీ దర్శకత్వంలో భారీ పానిండియా సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమా తర్వాత మరో తమిళ దర్శకుడు లోకేష్ కనకరాజ్ దర్శకత్వంలోనూ ఓ సినిమా చేస్తారు బన్నీ. మరి 'పుష్ప 3' ఎప్పుడు?.. ఇప్పుడు అటు అభిమానుల్లోనూ, ఇటు ఆడియన్స్‌లోనూ ఇదే ప్రశ్న. ఈ ప్రశ్నకు సమాధానం వచ్చేసింది. బన్నీ తన ప్రాజెక్టులతో ప్రస్తుతం బిజీగా ఉన్నారు. అలాగే దర్శకుడు సుకుమార్ కూడా త్వరలో రామ్‌చరణ్ సినిమాను డైరెక్ట్ చేయబోతున్నారు. ఈ ప్రాజెక్టులన్నీ పూర్తయితే గానీ 'పుష్పరాజ్' లైన్లోకి రాడు. అయితే.. ఇన్‌సైడ్ టాక్ ప్రకారం 'పుష్ప: ది ర్యాంపేజ్' పనులు నిదానంగా మొదలైనట్టు తెలిసింది. ఈ సినిమా కోసం హైదరాబాద్‌లో ప్రత్యేకంగా ఓ ఆఫీసును కూడా లీజుకు తీసుకున్నదట సుకుమార్ అండ్ టీమ్. ప్రస్తుతం ఆ ఆఫీసులో స్క్రిప్ట్ వర్క్ శరవేగంగా జరుగుతున్నదని టాక్ నడుస్తున్నది. ఈ మూడో భాగంలో ఎర్రచందనం సామ్రాజ్యాన్ని పుష్పరాజ్ తిరిగి ఎలా కైవసం చేసుకున్నాడు? శత్రువులను ఎలా అంతం చేశాడు? అనేదే ప్రధాన ఇతివృత్తంగా ఉంటుందని వినికిడి. ఏదేమైనా ఈ సినిమా సెట్స్‌కి వెళ్లాలంటే.. అది రెండేళ్ల పైమాటే.



## ప్రభాస్ లాంటి మొగుడు కావాలంట..!


తన వ్యక్తిగత విషయాలను పంచుకుంటూ మీనాక్షి చౌదరి తన ఫస్ట్ క్రష్ గురించి వెల్లడించింది. తాను తొమ్మిదో తరగతి చదువుతున్న సమయంలోనే ప్రేమలో పడ్డానని చెప్పి షాకిచ్చింది. అయితే అది తన తోటి విద్యార్థితో కాదు.. తన స్కూల్ టీచర్‌పై క్రష్ ఏర్పడిందట. ఈ విషయం తన స్నేహితులకు కూడా తెలియడంతో వారంతా తనను తెగ ఆటపట్టించేవారట. తన జీవితంలో అత్యంత మధురమైన జ్ఞాపకాలని మీనాక్షి గుర్తుచేసుకుంది. సినిమాల్లోకి వచ్చాక తన ఇష్టాల గురించి మాట్లాడుతూ డార్లింగ్ ప్రభాస్‌పై తనకున్న అభిమానాన్ని చాటుకుంది. గతేడాది ఒక ఇంటర్వ్యూలో తనకు ఎలాంటి భర్త కావాలో చెబుతూ.. "ప్రభాస్ లాగా మంచి హైట్ ఉండాలి, ఆయన లాగే గొప్ప మనసు ఉండాలి. ఇంటెలిజెంట్ గా ఉండే ప్రభాస్ లాంటి వ్యక్తి భర్తగా వస్తే బాగుంటుంది" అని తన మనసులోని కోరికను బయటపెట్టింది. అయితే ఇటీవల 'అనగనగా ఒక రాజు' ప్రీరిలీజ్ ఈవెంట్ లో మీనాక్షి తన కాబోయే భర్త గురించి మరిన్ని కండీషన్లు పెట్టింది. అతనికి వంద ఎకరాల వ్యవసాయ భూమి ఉండాలని, ఇంట్లో పని చేయాలని, బట్టలు ఉతకడమే కాకుండా ఐరన్ కూడా చేయాలని చెప్పింది. తనకు ఇష్టమైన రాజ్మా డిష్ వండటం రావాలని, రోజుకు మూడు గిఫ్టులు ఇవ్వాలని సరదాగా వ్యాఖ్యానించింది. అలాగే సినిమాల్లోని వారిని, మోడలింగ్ చేసే వారిని అస్సలు పెళ్లి చేసుకోనని స్పష్టం చేసింది. మీనాక్షి కండీషన్లు విన్న హీరో నవీన్ పొలిశెట్టి.. "ఇలాంటి అబ్బాయి దొరకడం కష్టం, నువ్వు ఏఐ లోనే ఒక అబ్బాయిని క్రియేట్ చేసుకోవాలి" అని అదిరిపోయే పంచ్ వేశారు. నటుడు సుశాంత్‌తో మీనాక్షి డేటింగ్‌లో ఉందంటూ వస్తున్న వార్తలపై కూడా ఆమె స్పష్టత ఇచ్చింది.



## ఆషికాకు బంపర్ ఆఫర్?

కన్నడ కస్తూరి అషికా రంగనాథ్ నిదానంగా తెలుగులోనూ బిజీ అవుతున్నది. నాగార్జున 'నా సామిరంగ' సినిమాతో తెలుగుతెరకు పరిచయమైన ఈ అందాల భామ.. రీసెంట్‌గా రవితేజ 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'తో తెలుగు తెరపై సందడి చేసింది. చిరంజీవి 'విశ్వంభర'లోనూ కీలక పాత్ర పోషించింది. ఈ సినిమా సమ్మర్‌లో విడుదలయ్యే అవకాశం ఉంది. ఇదిలావుంటే.. ఈ అందాలరాశి డైరీలోకి మరో ప్రస్టేజియస్ సినిమా వచ్చి చేరిందనే టాక్ ప్రస్తుతం ఫిల్మ్ వర్గాల్లో బలంగా వినిపిస్తున్నది. శర్వానంద్ కథానాయకుడిగా శ్రీనువైట్ల దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించనున్న ఈ సినిమాలో అషికా హీరోయిన్‌గా ఎంపికైందట. ఈ ఏడాది మార్చి నుంచి ఈ సినిమా షూటింగ్ మొదలు కానున్నట్టు తెలిసింది. ఈ సంక్రాంతికి 'నారీ నారీ నడుమ మురారి'తో గ్రాండ్ విక్టరీని అందుకున్నారు హీరో శర్వా. తెలుగులో ఇప్పటివరకూ సీనియర్ హీరోలతో జతకట్టిన అషికా తొలిసారి యంగ్ స్టార్ శర్వానంద్‌తో జతకట్టనుండటం విశేషం. ఈ విషయంపై అధికారిక ప్రకటన రావాల్సివుంది.

## పౌర్ణమి హీరోయిన్ల సందడి.. 20 ఏళ్లైనా తగ్గని అందం..



టాలీవుడ్ సీనియర్ హీరోయిన్స్ త్రిష, ఛార్మీ, నికిషా పటేల్ రీయూనియన్ అయ్యారు. ఇటీవలే దుబాయ్ లోని బ్లూవాటర్ ఐలాండ్ లో జరిగిన వీరి రీయూనియన్ కు సంబంధించిన ఫోటోస్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరలవుతున్నాయి.

కాగా వీరి ముగ్గురిని చూసి ఆశ్చర్యపోతున్నారు ఫ్యాన్స్. ముగ్గురు దాదాపు 20 ఏళ్లుగా సినిమా రంగంలో బిజీగా ఉంటున్నారు. ఇప్పటికీ ఏమాత్రం తగ్గని అందంతో కుర్రహీరోయిన్లకు సైతం పోటీనిస్తున్నారు. పౌర్ణమి సినిమా నాటి తమ స్నేహాన్ని గుర్తు చేసుకుంటూ త్రిష, ఛార్మీలు ఒకరిపై ఒకరు ప్రేమను కురిపించుకున్న ఫోటోస్ ఆకట్టుకుంటున్నాయి. ఈ అమ్మాయిలకు నేను అడిక్ట్ అయ్యాను అంటూ ఛార్మీ క్యాప్షన్ పెట్టగా.. బ్లూవాటర్ ఐ లాండ్ లో గర్ల్స్ ట్రిప్ రీయూనియన్ అంటూ నికిషా రాసుకొచ్చింది. ఇందులో ఒక ఫోటోలో ఛార్మీకి త్రిష ముద్దు పెడుతూ కనిపించింది. దాదాపు 20 ఏళ్ల క్రితం వీరిద్దరు పౌర్ణమి సినిమాలో నటించారు.

పౌర్ణమి సినిమాలో త్రిష, ఛార్మీ ఇద్దరు అక్కా చెల్లెళ్లుగా నటించారు. అలాగే నికిషా సైతం తెలుగు ప్రేక్షకులకు సుపరిచితమే. పవన్ కళ్యాణ్ నటించిన కొమురం పులి సినిమాలో నటించింది.

ఆ తర్వాత ఆమె సినిమాలకు దూరంగా ఉన్నప్పటికీ నెట్టింట మాత్రం చాలా యాక్టివ్‌గా ఉంటుంది ఇప్పుడు త్రిష, ఛార్మీ, నికిషా ముగ్గురు దుబాయ్ వేదికగా రీయూనియన్ పార్టీ జరుపుకున్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే.. ప్రస్తుతం ఛార్మీ నిర్మాణ రంగంలో సెటిల్ కాగా.. త్రిష మాత్రం వరుస సినిమాలతో అలరిస్తుంది.

అలాగే నికిషా కూడా సినిమాలకు దూరంగా ఉంటుంది.

Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at Hamara Warangal Printers and Graphics, # 25-8-182, Babuji Nagar, Kazipet, Warangal, Telangana - 506003.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500 039. **Cell: 9391 544 889. PRGI No: TGTEL/25/A0314**. email: **jayabherinews@gmail.com, www.jayabheridaily.com**